సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 27 | అక్టోబర్ | 2024 | పేజీలు : 22



## రక్తదానం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



6 లో



# ఎల్ఆర్ఎస్ స్లో....!

- గడువులోపు గగనమే
- ప్రత్యేక బృందాలు నియమించినా నెమ్మదిగా ప్రక్రియ
- మున్సిపాలిటీ పరిధిలో మరి అధ్వానం
- దరఖాస్తుల పరిశీలనలో సగం కూడా పూర్తి కాని వైనం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 26, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ఉమ్మడి జిల్లాలో గడువులోపు పూర్తి కావడం కష్టతరంగానే కనిపిస్తోంది. అక్రమ లే అవుట్లలోని పాట్ల క్రమబద్ధికరణ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియ ఉమ్మడి జిల్లాలో నత్త నడకన సాగుతుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దరఖాస్తుల పరిశీలన సగం కూడా పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఆదాయం రావడం అనుమానమేనని భావిస్తున్నారు. దర ఖాస్తుల పరిశీలన కోసం ప్రభుత్వం కమిటీలు వేసి మూడు నెలలు దాటినా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు సగం దరఖాస్తుల వెరిఫికేషన్ కూడా పూర్తి కాలేదు. మూడు నెలల క్రితం మిగతా 2లో..



## బెటాలియన్ పోలీసుల
# తిరుగుబాటు

- నిన్నటి దాకా కుటుంబ సభ్యులు
- నేడు ప్రత్యక్ష ధర్నాలకు దిగిన పోలీసులు
- పోలీస్ డ్యూటీ కాదు చేసేది వెట్టిచాకిరి
- అధిక పని గంటల నుండి విముక్తి చేయండి

2 లో

# మినీ మేడారం జాతర తేదీలు ఖరారు

ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు తేదీలు ఖరారు చేసిన పూజారులు



2 లో



## మినీ మేడారం జాతర తేదీలు ఖరారు

**ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు**

**తేదీలు ఖరారు చేసిన పూజారులు**



తాడ్వాయి, అక్టోబర్26 , మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర . ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శిం చుకుంటారు. శనివారం మేడారంలోని కళ్యాణ మండపంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులంతా కలిసి వచ్చే యేడాది 12 ఫిబ్రవరి 2025 నుండి 15 ఫిబ్రవరి 2025 వరకు మినీ మేడారం జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మినీ జాతరకు నాలుగు నెలల సమయం ఉన్నప్పటికీ ముందస్తుగా ప్రభుత్వం జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని ముందస్తుగా పూజారులు తేదీలను ఖరారు చేశారు. ఇప్పటికే భక్తులు ఆది, బుధ,గురు, శుక్రవారాలు అనేకమంది భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్న విషయం తెలిసిందే. దీంతో పూజారులు శనివారం మినీ జాతర తేదీలను ఖరారు చేశారు.

# ఎల్ఆర్ఎస్ స్లో....!



మొదటి పేజీ తరువాయి..

ప్లాట్ల క్రమబద్ధీకరణ కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గడువులోగా దరఖాస్తులు పరిశీలించి ప్లాట్ల దారులకు ప్రయోజనం చేకూర్చాలని ప్రభుత్వం ఆదేశించింది. నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్న వారు తమ ప్లాట్లు రెగ్యు లరైజేషన్ అవుతాయని సంబరపడ్డారు. కానీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దర ఖాస్తుల పరిశీలన స్లోగా సాగుతుంది. రెవెన్యూ , మున్సిపల్ , ఇరిగేషన్ , పంచాయతీ శాఖల అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను సర్వే కోసం నియమించినా ప్రక్రియ వేగం పుంజుకోవడం లేదు. ఇప్పటికిప్పుడు దరఖా స్తుల పరిశీలిన వేగవంతం చేసిన నిర్ణిత గడువులో లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం తరంగా కనపిస్తోంది. నాలుగేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ ఎస్ ప్రక్రియ కోసం దరఖాస్తులు స్వీకరించింది. కొందరు 1000 చెల్లించి దరఖాస్తు చేసుకోగా మరి కొందరు 10వేలు చెల్లించి దరఖాస్తు చేశారు. ఆ తరువాత పక్కన పెట్టి మిన్నకుండి పోయింది. దీంతో దరఖాస్తుదారులకు మళ్లీ ఎదురు చూపులు తప్పలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించడం తో దరఖాస్తుదారులకు ఊరట లభించింది. అయితే అర్జీల పరిశీలనలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

### ప్రత్యేక బృందాలు నియమించినా

రాష్ట్ర ప్రభుత్వం 2020 ఆగస్టు 28 తేది వరకు ఎల్ ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకునేం దుకు అవకాశమిచ్చింది. కానీ అప్పట్లో ప్రక్రియ ముందుకు సాగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆగస్టు 1 నుంచి మళ్లీ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కొనసాగిస్తోంది.అయితే గతంలో మాదిరిగా కాకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రధానంగా దరఖాస్తుదారుడు కొనుగోలు చేసిన స్థలం పట్టా, ప్రభుత్వ భూమా లేదా ఏదేని చెరువు, కుంట ఎఫ్టిఎల్ , బఫర్ జోన్ లో ఉందా అనే అంశాలతో పాటు ఆ ప్లాట్ కు సంబంధించిన లింక్ డాక్యుమెంట్ల ను మున్సిపల్ , రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షణంగా పరిశీలించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్ లోడ్ చేస్తున్నారు. జిడబ్ల్యూఎంసి 101341 దరఖాస్తులు రాగా 100991 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఇప్పటి వరకు 50 శాతం లోపు కూడా పూర్తి కాలేదు. అదేవిధంగా నర్సంపేటలో 5421, జనగామ లో 18379, మహబూబాబాద్ 12201, తొర్రూర్ లో 10300 , మరిపేడ 2629, జయశంకర్ 3771 . పరకాల లో 3194 దరఖాస్తులు రాగా అందులో కనీసం 50 శాతం లోపు కూడా పూర్తి కాలేదని అధికార వర్గాలు తెలిపాయి. ఉమ్మడి జిల్లాలో ఎల్ఆర్ఎస్ పరిశీలన ప్రక్రియ లో భాగంగా మున్సిపల్, పంచాయతీల్లో అధికారులకు అందిన దరఖాస్తులను పరిశీలించి గడువులోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ను పూర్తి చేయాలని ఓ వైపు ప్రభుత్వం ఆదేశించింది. కాగా అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో దరఖాస్తుల పరిశీలనలో ప్రగతి కనిపించడం లేదు. ఇప్పటికి అనుకున్న స్థాయిలో పరిశీలన పూర్తి కాకపోవడం పరిస్థితికి అద్దం పడుతుంది. ప్రక్రియ నత్తనడకన సాగుతుం డడాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శాఖ పరమైన రెగ్యులర్ కార్యకలా పాలను నిర్వహిస్తూ సర్వే చేపట్టాల్సి రావడం ఇబ్బందికరంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. దరఖాస్తుదారుల సెల్ నంబర్లు , చిరునామాలు లభించని కారణంగానే ఈ పరిస్థితి ఉందని అ ధికారులు చె బుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ మరింత వేగవంతం చేస్తామని పేర్కొంటున్నారు దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసిన నిర్ణీత గడువులో లక్ష్యాన్ని చేరుకోవడం కష్టతరంగానే కనిపిస్తోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

# బెటాలియన్ పోలీసుల తిరుగుబాటు



**నిన్నటి దాకా కుటుంబ సభ్యులు**

**నేడు ప్రత్యక్ష ధర్నాలకు దిగిన పోలీసులు**

**పోలీస్ డ్యూటీ కాదు చేసేది వెట్టిచాకిరి**

**అధిక పని గంటల నుండి విముక్తి చేయండి**

**అడర్లీ వ్యవస్థ,మెస్ విధానం రద్దు చేసి ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి**

**మామునూరు ఫోర్త్ బెటాలియన్ లో ప్రత్యక్ష ఆందోళన చేపట్టిన పోలీసులు**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్26 మేజర్ న్యూస్(సూర్య): పోలీసు అధికారుల తీరు తో మా జీవితాలు దినం దినం బిచ్చగాండ్ల కంటే అధ్వనంగా తయారు అవుతున్నాయని బెటాలియన్ పోలీసులు తిరుగుబాటు చేపట్టారు.నిన్న మొన్నటి దాక పోలీసుల భార్యలు,కుటుంబ సభ్యులు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేపడితే శనివారం నాడు మామునూర్ నాలుగవ బెటాలియన్ పోలీసులు ప్రత్యక్ష ఆందోళనలకు దిగారు. బెటాలియన్ గేట్ ముందు బైఠాయించి గంటల తరబడి నిరసన చేశారు.మేము పోలీసులము అని చెప్పుకునే విదంగా లేదని కేవలం బెటాలియన్ లో పోలీసుల డ్యూటీ అంటే వెట్టిచాకిరి తప్ప మరేమి లేదని వాపోయారు.అధికారుల సొంత పనులకు, కుటుంబ పనులకు వాడుకుంటారని ఆవేదన చెందారు.అంతే కాకుండా అడ్డమైన పనులు గడ్డి పీకడం,చెత్త ఊడ్వడం,తట్ట పని,చెట్లు నరకడం లాంటి అనేక పనులు చేయిస్తూ వెట్టిచాకిరి ని గుర్తు చేస్తున్న తీరు తో మా జీవితాలు కుమిలిపోతున్నాయని అన్నారు. దీనితో మేము బెటాలియన్ లో పోలీసులము అనే విషయాన్ని మరిచి పోయేలా పరిస్థితులు ఉన్నాయని వారి బాధలను చెప్పుకున్నారు.దానికి తోడు ఇంటి కి పోయే అవకాశాలు చాలా తక్కువ అని ఒక వేళ ఇంటికి పోతే వెంటనే అడర్లీ,రోల్ కాల్స్,రికార్డ్ ల పేరుతో ఏ టైం లో పోన్ చేసి పిలిస్తారేమో అని భయం భయం తో కుటుంబం తో గడుపాలి అన్నారు.అలాగే మా పిల్లలు మమ్మల్ని గుర్తు పట్టలేని స్థితిలో మా పోలీసు బతుకులు ఉంటున్నాయి.పోలీసుల మని చెప్పి పెండ్లి చేసుకున్న ఆడవారి ముందు మా జీవితాలు చులకన గా అవుతున్నాయి అని చెప్పారు.ఎనమిది గంటల కంటే ఎక్కువ పని గంటలు లేకుండా, ఎక్కడ డ్యూటీ చేస్తే అక్కడ వంట చేసుకొని తినే పద్దతి,అలాగే బెటాలియన్ లో ఉన్న మెస్ విధానం రద్దు చేసి సివిల్,ఏఆర్ పోలీసు లాగా డ్యూటీ వేసి వాటి నుండి మమ్మల్ని విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.డ్యూటీ విషయంలో ఎస్పి కి అటాచ్ ఉండాలని ఎక్కడైన మూడు లేదా ఐదు సంవత్సరాలు ఒక చోట స్థిరంగా డ్యూటీ ఉండేలా చూడాలని కోరారు.అలాగే డ్యూటీ లో ఉండి యూనిఫామ్ ధరించి ప్రత్యక్ష ధర్నాకు దిగిన పోలీసులపై పై అధికారులు చర్యలు తీసుకుంటారో లేదా వారి బాధలను అర్థం చేసుకొని ఏక్ పోలీస్ అమలు చేయాలంటున్న డిమాండ్ ను నెరవేరుస్తారో వేచి చూడాలంటున్నారు.





## ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన సమావేశం



తాడ్వాయి అక్టోబర్ 26మేజర్ న్యూస్ సూర్య: ఖరీఫ్ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు చేయవలసిన పద్ధతులపై తాడ్వాయి లోని రైతు వేదికలో శనివారం తాడ్వాయి,గోవిందరావుపేట మండలాలకు సంబంధించి పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం పౌరసరాపరాల జిల్లా మేనేజర్ రాంపతి ఆధ్వర్యంలో పి పి సి, సెంటర్ ఇన్చార్జి లకు, బుక్ కీపర్ లకు, వ్యవసాయ అధికారులకు, ఆదర్శ రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ పలు సలహాలు, సూచనలు కొనుగోలు కేంద్రాల నిర్వహణ, కొనుగోలు వివరాలు, చెల్లింపులకు సంబంధించి ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో తేమశాతం గుర్తించడం దొడ్డు రకం, సన్నధాన్యం రకం గుర్తించడం విధానాలు,గ్రేయిన్ కాలిపర్, హస్కరిమూవర్ పరికరముల ద్వారా సన్నధాన్యం, దొడ్డు ధాన్యం ఏ విధంగా గుర్తించాలో తెలిపారు. ట్రాన్స్పోర్ట్ చేసే విధానంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఫైసల్ హుస్సేన్, డి సి ఓ సర్దార్ సింగ్,జిసిసి మేనేజర్, తహసీల్దార్ రవీందర్,వ్యవసాయ అధికారి శ్రీధర్,విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, బుక్ కీపర్లు,ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సేవాదళ్' జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రవణ్ కుమార్



జఫర్ గడ్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రం లోని వడ్డే గూడెం గ్రామానికి చెందిన బో నగిరి శ్రవణ్ కుమార్ 'వాసవి సేవాదళ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిం నట్టు జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వాసవి సేవాద జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ మండల అధ్యక్షులు రేవూరి రమేష్ జిల్లా నాయకులు కృష్ణమూర్తి మండల నాయకులు దోడ రమేష్ .యుగంధర్ సోమేశ్వర్ . రవి . శ్రీను ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పర్వతగిరి గ్రామ బిఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి (అక్టోబర్ 26 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో పెండ్యాల సుమన్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వర్రావు పరామర్శించే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు వీరితోపాటు మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు సీనియర్ నాయకులు సముద్రాల రాజన్న నాగుల బాబు చీదురు తిరుపతి మాచవరం రమేష్ నీరటి సదానందం చిన్న పల్లిదేవేందర్ జంగా వీరమల్లు నేరేడు ఉపేందర్ యూత్ నాయకులు అజయ్ పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయరంగం

### నష్టాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు
### రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

గీసుగొండ అక్టోబర్26 మేజర్ న్యూస్ (సూర్య): ప్రత్యక్షంగాను,పరోక్షంగాను నేటికీ 75% మందికి ఉపాధినిస్తున్న వ్యవసాయం సంక్షోభంలో పడిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు.శనివారం గీసుగొండ మండల కొనయమాకుల గ్రామంలో బరుపటి రవీందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైతు సంఘ రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక,నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా,నిర్మానాత్మకంగా పని చేయడంలో చిత్తశుద్ధి చూపలేక పోవడంతో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నష్టాలతో మూత పడుతున్నాయని అన్నారు.లక్షలాదిమంది కార్మికులు, ఉద్యోగులు నిరాశ్రయులుగా మారిపోతున్నారని,ప్రభుత్వాలు, రైతాంగానికి అరకొర సదుపాయాల పేరుతో నగదు సహాయాలను అందిస్తూ రైతాంగం వ్యవసాయాన్ని నెట్టుక వచ్చేలా చేస్తున్నారని,శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించకపోవడం బాధాకరమని శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు నిర్మించుకొని రైతులకు



ప్రభుత్వాలు ఇచ్చే ఎన్నికల హామీలను తక్షణమే నెరవేర్చేలా రైతంగ ఐక్యతగా ఉద్యమాలను నిర్మించుటకు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు,రైతాంగానికి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి,గీసుగొండ మండల ప్రధానకార్యదర్శి వజ్ర రాజు,జిల్లా కమిటీ సభ్యులు మోకిడి పేరయ్య, మండల కమిటీ సభ్యులు రామారావు, సాంబశివరావు ,బిల్లా హేమంత్ శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడల్లో సంగెం విద్యార్థుల విజయకేతనం



### అండర్17 విభాగంలో 17 బహుమతులు
### ఛాంపియన్షిప్ సొంతం చేసుకున్న విద్యార్థులు
### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
### ఎం.జి.పి పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.యాదగిరి

గీసుగొండ (సంగెం) అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఎం.జె.పి పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.యాదగిరి అన్నారు.మహాత్మా గాంధీ జిల్లా స్థాయి క్రీడల్లో దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలోని ఎం జె పి సంగెం పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభాగంలో 17 బహుమతులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. కె అభిలాష్, ఏ విద్యాకర్, జి మనోజ్, కే సాయికుమార్,బి గణేష్, ఆర్ రిషి ప్రిన్స్, ఎస్ సృజన్ కుమార్ ,ఎన్ దీక్షిత్, కే సాత్విక్,ఈ చరణ్ తేజ్, ఎస్ ప్రణయ్ తేజ,ఎం అజయ్ కుమార్, పి కోటేష్ తదితర విద్యార్థులు ప్రథమ స్థాయిలో ఆరు బహుమతులు,ద్వితీయ స్థాయిలో ఐదు బహుమతులు,తృతీయ స్థాయిలో ఆరు బహుమతులు మొత్తం 17 బహుమతులతో పాటు19 పాయింట్లుతో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ యాదగిరి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.అనంతరం క్రీడల్లో రాణించిన విద్యార్థులను, సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులైన శ్రీకాంత్, శ్రీనాథ్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే అశోక్, ఏ రేణుక, జి రజిత తదితరులు పాల్గొన్నారు.



## సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ

పర్వతగిరి (అక్టోబర్ 26) సూర్యా న్యూస్ :పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆలయ నిర్మాణం పనుల కోసం డెక్క ఏకలక్ష్మి నరసయ్య తమ వంతు సహాయంగా 25116 లు నగదు రూపకంగా అందించారు. వారిని వారి కుటుంబ సభ్యులను భగవంతుని ఎల్లవేళలా చల్లగా చూడాలని గ్రామ పెద్దలు కోరినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే దినోత్సవం




గణపురం అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో శనివారం ఫ్రూట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. మొక్కల నుండి లభించే వివిధ రకాల పండ్ల ప్రాముఖ్యత, నిజ జీవితంలో వినియోగం పై ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పండ్ల ఆకృతుల వేషధారణ, క్విజ్ నృత్య ప్రదర్శనలతో పాఠశాలను పండ్ల తోటగా మార్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ పండ్లు ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన అవసరమైన విటమిన్లు ఖనిజాలకు అందిస్తాయని అన్నారు. పిల్లలకు, తల్లిదండ్రులకు పోషకాహార ఆరోగ్య ప్రయోజనాలపై మరింత అవగాహన పెంచడానికి ఫలవంతమైన ఆలోచనలు కలగజేయడానికి, ఉత్తమ జీవన విధానానికి నాంది పలుకుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయినిలు రేవతి, ఝాన్సీ, స్వర్ణలత, కాళేశ్వరి, హీనా,లక్ష్మి ,శ్వేత ,దివ్య, వనజ తో పాటు పి.డి మోహన్, రమేష్ లు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జోనల్ చైర్మన్‌గా గందె సోమన్న



జఫర్ గడ్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: ఆర్య వైశ్య సంఘం జనగాం జిల్లా జోనల్ కమిటీ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన గందె సోమన్న నియమితు లైనట్లు ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రకటిం చింది. జఫర్ గడ్ పట్టణానికి చెందిన గందె సోమన్నగత కొద్ది కాలంగా ఆర్యవైశ్య కా ర్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారు.ఇతని సేవలను గుర్తించిన జిల్లా సంఘం జోనల్ చైర్మన్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుచూ జోనల్ చైర్మన్ గా ఆర్యవైశ్యులకు మరింత సేవచేసే అవకాశం కలిగిందన్నారు. జనగామలో ఉషోదయ కన్వెన్షన్ హాల్లో నేడు ప్రమాణ ప్రమాణ స్వీకారం చేయనున్నానని గందె సోమన్న తెలిపారు తనను నియమించిన జిల్లా సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కు,మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు రేవూరి రమేష్ ,బోనగిరి శ్రవణ్ కుమార్ ,దొడ్డ రమేష్ ,సీనియర్ నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి, గందే సీతారాములు ఇమ్మడి అశోక్ ,టౌన్ అధ్యక్షులు అంచూరి యుగంధర్ కు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు తరలి వెళ్లిన పర్వతగిరి మాదిగ నాయకులు



పర్వతగిరి (అక్టోబర్ 26) సూర్య న్యూస్: వరంగల్ లో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహాసభకు వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుంచి మాదిగలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా శ్రీనివాస్, జిల్లా ధర్మయ్య, బొట్ల మధు, చిన్న పెళ్లి దేవేందర్, బోట్ల వెంకటేశ్వర్లు, ఆర్షం దుర్గ స్వామి, అలవాల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ఆర్యవైశ్య డైరెక్టర్‌గా డి సోమేశ్వర్



జఫర్ గడ్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా ఆర్యవైశ్య డైరెక్టర్ గా సోమేశ్వర్ జ ఫర్గడ్ మండలం కేంద్రానికి చెందిన దాంశెట్టి సోమేశ్వర్ ను జనగామ జిల్లా డైరెక్టర్ గా నియమించడం జరిగిందని తెలిపారు తన నియా మకానికి సహకరించిన జిల్లా అధ్య క్షులు గంగిశెట్టి ప్రమోద్ మండల అధ్యక్షులు రేవూరి రమేష్ జిల్లా నాయ కులు కృష్ణమూర్తి మండల నాయకులు శ్రవణ్ కుమార్ మణికాంత్. దోడ రమేష్ . పటూరి.శ్రీధర్ . ఆంచురి యుగంధర్ రవి .అంచూరి శ్రీను ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గత ప్రభుత్వాల నాయకులు అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందనివ్వలేదు

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

### కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీచేసిన ఎమ్మెల్యే



నెల్లికుదురు అక్టోబర్ 26 మేజర్ న్యూస్(సూర్య) : గత పాలక ప్రభుత్వాలు కక్ష సాధింపుచర్యలతో అర్హులైన లబ్ధిదారులకుపథకాలనుఅందనివ్వలేదని మహ బూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలోతహసిల్దార్ రాజు అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాదీ ము బారక్ చెక్కులను ఎమ్మెల్యే 96 మంది లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూకల్యాణ లక్ష్మి పథకాన్ని మొట్టమొదటిగాకాంగ్రెస్ పార్టీ నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని,అదే పథకాన్ని గత ప్రభుత్వంఅమలు చేసిందని అన్నారు.96 మంది లబ్ధిదారులకు గాను 96 లక్షల11,136 రూపాయల చెక్కులలో బీసీలకు44 చెక్కులు ఎస్సీలకు 14 చెక్కులు,ఎస్టిలకు 38 చెక్కులు అందించినట్లు తెలిపారు.మండలంలో ఎటువంటి సమస్య ఎదురైనానా వద్దకు తేవాలనిపార్టీ కోసం శ్రమించే నాయ కులు కార్యకర్తలకుఎల్లవేళలా సానుకూలంగాన్యాయం జరిగేలా చూస్తానని



అన్నారు.అలాకాకుండా మీకు మీరేమీడియా వద్దకువెళ్లిచులకనవేసుకొని కాంగ్రెస్ పార్టీ పరువు తీయొద్దని హెచ్చరించారు.గత ప్రభుత్వాల నాయకులు చేసిన నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వ ఖజానాకువారి దెబ్బ పడటంతో తులం బంగారం అందించలేకపోతున్నామని అన్నారు.మహిళల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితబస్సుసౌకర్యం,500 కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలుఅర్హులైన నిరుపేదల కి అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోఆర్ ఐఎండి అబ్దుల్ రెహమాన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్,జిల్లాఉపఅధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు గూగులోతు బాలాజీనాయక్ కాసం లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుఎదల్లయాదవ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్లమానేందర్, మం డల నాయకులుఇట్టి దేవేందర్ రెడ్డి,పానుగోటి రామారావు,పులి వెంకన్న,రాస వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాలఅధ్యక్ష కార్యదర్శులుమాజీ సర్పంచులు తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కారోబార్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### నూతన అధ్యక్షులు బండారి రాములు

### అధ్యక్ష కార్యదర్శులుగా రాములు,సునీల్ ఏకగ్రీవం



నెల్లికుదురు అక్టోబర్ 26మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణగ్రామపంచాయతీ యూనియన్ మండల కారోబార్ల,గ్రామపంచాయితి సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన మండల అధ్యక్షులుబండారి రాములు అన్నారు.శనివారంమండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బర్ల సాయిలు మాజీ మండల అధ్యక్షులు దర్శనం రాము ఆధ్వర్యంలో మండల బాడీ కమిటీని ఏకగ్రీవఎన్నిక జరిగింది.మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి





చెందినబండారి రాములును అధ్యక్షులుగా,హేమ్లు తండా కి చెందిన గుగులోతు సునీల్ నుప్రధాన కార్యదర్శిగా,గౌరవాధ్యక్షులుగా నల్లబెల్లి రవి,ఉడుత యా కాలు ,రామగిరి ఉప్పలయ్య ,సోషల్ మీడియా ఇన్చార్జిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష కార్య దర్శులు మాట్లాడుతూ గ్రామపం చాయతీ కారబర్లగ్రామ సిబ్బంది సమస్యలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండిసమస్య తీర్చే విధంగాఉంటామని అన్నారు.ఈ ఎన్నికకు సహకరించి నప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగానూతన మండలబాడి మాజీ మండల అధ్యక్షులు దర్శనం రాముని శాలువ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కారోబార్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఎస్. ఐ తాజుద్దీన్

### పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

ఏటూరు నాగారం అక్టోబర్ 26. మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లో గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఏటూరు నాగారం ఎస్. ఐ తాజోద్దీన్ చీరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ఆయన కొనియాడారు.గ్రామంలో పరిశుభ్రత నెలకొంటున్నదంటే వారితోనే సాధ్య మౌతుందని ఆయన అన్నారు.క పారిశుధ్య కార్మికులను ప్రోత్స



హించాలని, గౌరవము ఇవ్వాలని ఎస్. ఐ తాజోద్దీన్ అన్నారు.

# అభివృద్ధికి ప్రజల సహకారం ఉండాలి

### అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### డివిజన్ లోని సమస్యలపై ఎమ్మెల్యే రేవూరి సమీక్ష

గీసుగొండ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల రైతు వేదిక భవనంలో జిడబ్ల్యు ఎంసీ పరిధిలోని 15 వ డివిజన్ లో గల అభివృద్ధి పనుల పురోగతి, సమస్యల పరిష్కారంపై శనివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడ హాజరైనారు. అనంతరం రెడ్డిపాలెం గ్రామంలోని





బొడ్రాయి వద్ద ప్రజలు అధికారులతో ప్రజలు ఎదుర్కొంటా సమస్యలను అడిగి తెలుసుకుని వారి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు.15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ పరిధిలోని శానిటేషన్,నీటి సరఫరా, వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వైద్య సేవలు, గుడుంబా, గంజాయి నిర్మూలన, తదితర సమస్యల పురోగతి గురించి ఎమ్మెల్యే సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారం లేనిది అధికారులు ఏమి చేయలేరని సమస్యల పరిష్కారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వంపై ఆధారపడకుండా సామాజిక బాధ్యతతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.వచ్చే ఐదు సంవత్సరాలలో లోగా ప్రాధాన్యత క్రమంలో చేసి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ రియాజుద్దీన్,పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆధైర్య పడవద్దు అండగా ఉంటాం

### మృతునికి కుటుంబానికి ఆర్థిక సహాయం



పరకాల, అక్టోబర్ 26, సూర్య న్యూస్ : అధైర్య పడవద్దు అండగా ఉంటా మని భరోసా కల్పిస్తు ఆర్య వైశ్య ప్రముఖులు, ఎరువుల డీలర్లు, పరకాల, వరంగల్ ప్రాంత వైశ్య సోదరుల సహకారంతో శనివారం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. పరకాల పట్టణంలోని అంచూరి ప్రదీప్ కుమార్ అగస్టు 18 వ తేదిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి పిల్లల జీవనోపాధికి గాను ఆర్య వైశ్య ప్రముఖులు , ఎరువుల డీలర్లు , పరకాల, వరంగల్ ప్రాంత వైశ్య సోదరుల సహకారంతో మూడు లక్షల 39వేల రూపాయలు పరకాల పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసి మృతుని భార్య ప్రియాంకకు అందచేశారు. కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆల య కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పరకాల మండల అర్య వైశ్య సంఘం అధ్యక్షులు, పరకాల పట్టణ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యదేవర సదానందం , హనుమ కొండ జిల్లా అర్య వైశ్య సంఘం కోశాధికారి శ్రీరాం రవీందర్ , తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



### సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి

### మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలుకు సఖి చేయూత

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 26 మేజర్ న్యూస్: బాధిత మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం సఖి కేంద్రం కృషి చేస్తుందని




భూపాలపల్లి సఖి కేంద్రం సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రిఅన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూజయశంకర్ భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం, గిద్ద ముత్తారం గ్రామంలో నీ బస్సు షెల్టర్ లో గత పది రోజుల నుండి ఒక వృద్ధ మహిళ ఉంటుందని ఆ గ్రామానికి చెందిన బైరి కుమార్, హరీష్ గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు మహిళా హెల్ప్ లైన్ 1 8 1 కి ఫోన్ చేయడం జరిగిందని ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి విచారించగా వృద్ధ మహిళ మతిస్థిమితం కోల్పోయి ఉందని గమనించడం జరిగిందని గాయత్రి తెలిపారు.జిల్లా సఖి సెంటర్ కి వృద్ధ మహిళని తరలించి బోజనం పెట్టి,తన ఇంటికి పంపించడానికి వివరాలు సేకరిస్తూ విచారణ చేస్తున్నామని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు.మానవ సేవే మాదవ సేవగా ముందుకు వచ్చి వృద్ధ మహీళకు సహాయం చేయడం కోసం మహిళా హెల్ఫ్ లైన్ కి కాల్ చేసి మాకు సమాచారం అందించిన గిద్దముత్తారం చెందిన వ్యక్తులుబైరి కుమార్,హరీష్ లను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో బాధిత మహిళలు తమ సమస్యల పరిష్కారానికి సఖి సెంటర్ ను ఆశ్రయించాలని, వారు రాలేని పక్షంలో మా సఖి నెంబర్ 8500009433 కి ఫోన్ చేస్తే మా సిబ్బంది మీమ్మల్ని సఖి సెంటర్ కి తరలిస్తారని తెలిపారు. మీ చుట్టుపక్కల ఎవరైనా బాధిత మహిళలు, వృద్ధులు ఉన్నచో వారికి సంబంధించిన సమాచారాన్ని 181 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని ,లేదా మా సఖి సెంటర్ నెంబర్ 8500009433 కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని గాయత్రి విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

**అంగన్వాడి భవన నిర్మాణాలకు రోడ్లకు శంకుస్థాపన**

గణపురం అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అన్నారు. శనివారం మండలంలోని గాంధీనగర్ గణపురం సీతారాంపూర్ నగరంపల్లి ధర్మారావుపేట పరుశురాంపల్లి వెంకటేశ్వర్ల పల్లి చెల్పూర్



గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలకు రోడ్లకు సుమారు 12 కోట్లతో శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులైతే ఆ ప్రాంతం నియోజవర్గం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



చుడుతున్నామని అన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని మోడల్ అంగన్వాడి కేంద్రంగా చేయడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, గణపురం రైతు సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, చెల్పూర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి, జూడపాక శంకరయ్య మాట్లాడి నారాయణ రెడ్డి,ఎండి చోటే మియా, విడిదినేని, అశోక్ కట్కూరి శ్రీనివాస్, పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బోనాల రాజమౌళి, తాళ్లపల్లి భాస్కరరావు, అంగన్వాడి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడి చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

**10వతరగతి గ్రేడ్ విద్యార్థులకు పారితోషకం పంపిణీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆక్టోబర్26,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు.వై.యం.సి.ఎ అద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల 10 వతరగతి 2023–24 వ సంవత్సర ఐ మరియు ఐఐ గ్రేడ్ విద్యార్థులకు నగదు ప్రోత్సహకం ను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో పంపిణి చేశారు.శనివారం వై.యం.సి.ఎ కార్యదర్శి బొడ్డు సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో హాజరై మాట్లాడుతు వై.యం.సి.ఎ యొక్క సేవా భావము గొప్పదని భారతదేశం లో మొట్టమొదటి పిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల తమిళనాడులో స్థాపించి ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసి భారతదేశం తరుపున పాల్గొనుటకు ప్రోత్సహించిందని, విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. మంచి సేవాభావము కలిగి తల్లిదండ్రుల కోరిక తీర్చాలని దేశాభివృద్ధి విద్యార్థులైన మీపైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల విద్యాధికారి వి.వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంచార్జ్ హెచ్ ఎం జి సంజీవ, వై.యం.సి.ఎ మెంబర్స్ రెవరెండ్. అనూదిప్, ట్రెజరర్ బొడ్డు శశికర్, శకుంతల, కె. సతీష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

**హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్**

హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలు లో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యెక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి–హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్



పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా , కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ , జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

వరంగల్ క్రైమ్, అక్టోబర్ 26, సూర్య న్యూస్: రక్తదానం చేస్తే మరో ముగ్గరి ప్రాణాలు కాపాడ గలమని అది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో యం.జి.యం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా రక్తదానంపై ఉన్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిసిపి రవీందర్ , అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, ఆర్.ఐలు శ్రీధర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, స్వర్జన్ రాజ్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, రామకృష్ణ ,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ యం.జి.యం రక్తనిధి డాక్టర్ ఆశతో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్, పరిపాలన మరియు యం.జి.యం సిబ్బంది పాల్గోన్నారు.

# ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 26 (మేజర్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఒలతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డిపిఓ దేవ్ రాజ్ లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో ఎన్నో మంచి పనులు చేసే అవకాశం ఉంటుందని దీన్ని సద్వినియోగం చేసుకొని మనసుకు సంతృప్తినిచ్చే విధంగా మనసు పెట్టి పనిచేయాలన్నారు. జిల్లాలోని 31 వసతి గృహాల్లో అత్యవసర మైన 3 పనులను తక్షణమే నివేదిక సిద్ధం చేసి సమర్పించాలనీ అధికారులను సూచించారు. 3 రోజులలో పనులకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణలో భాగంగా





విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఎంతో డబ్బును వెచ్చిస్తుందని అన్నారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలాన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, పర్యటనలు వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. గ్రామాల్లో నీటిని సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడం పై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో వాటర్ లికేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అన్నీ కులాల సామజిక వర్గాలకు సంబందించిన ఆర్థిక పరమైన, సామజిక పరమైన, రాజకీయ పరమైన సమస్యల గురించి మండల కేంద్రము లలో సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, ఆర్ డబ్లుఎస్ డిఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### మిల్లర్ల సమస్యలను పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై అధికారులతో సమీక్ష

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 26 మేజర్ న్యూస్: సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లోని ఐడివోసి సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ వానాకాలం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ – ఏ రకానికి రూ. 2320, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ప్రతీ క్వింటాలుకు అదనంగా రూ. 500 చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సమావేశంలో



రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే పరిష్కారానికి చొరవ తీసుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, జిల్లా మేనేజర్ రాములు, డీసీవో వాల్య నాయక్, ఇంచార్జీ డిఆర్డిఓ అవినాష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఎంవో కనకశేఖర్, అన్ని మండలాల పీఏసీఎస్ చైర్మన్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, మండల అగ్రికల్చర్ అధికారులు, ధాన్యం సప్లై చేసే కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# సికేఎం ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ పై కత్తితో దాడి

కాశిబుగ్గ 26 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ సికేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుపై రోగి బంధువులు కత్తితో దాడి చేసిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రంగసాయిపేటకు చెందిన సయ్యద్ షబ్బీర్ ప్రసూతి అయినా బంధువును చూసేందుకు అర్ధరాత్రి రాగా సెక్యూరిటీ గార్డ్ అతని అనుమతించలేదు దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం కాగా, ఆవేశంలోకి లోనైనా షబ్బీర్ వెంట తెచ్చుకున్న కత్తితో దాడికి యత్నించాడు. దాడి నుంచి తప్పించుకొని సెక్యూరిటీ గార్డ్ గట్టిగా అరవడంతో అవుట్ పోస్ట్ లో ఉన్న పోలీసులు వచ్చి అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనపై సికేఎం ఆసుపత్రి సూపింటెండెంట్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతామని. విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లపైన, ఆస్పత్రి సిబ్బంది పైన దాడులు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



### ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

వెంకటాపూర్ (రామ ప్ప) అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత బిపి, షుగర్, ఈసీజీ వంటి ఇతర రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచిత మందుల పంపిణీ కూడా చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి దాదాపుగా 1000 మందికి పైగా ఉచిత వైద్య శిబిరం ద్వారా సేవలు అందుకున్నారు. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్, జనరల్ మేనేజర్ సుమన్ రావు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సేవలు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంటాయని జనరల్ మేనేజర్ సుమన్ రావు తెలియజేశారు.




**పట్టా పాస్ బుక్ పోయినది**

నా పేరు బోనగాని సాంబయ్య
తండ్రి పేరు జగ్గయ్య
హనుమకొండ జి॥ పరకాల మం॥
పోచారం గ్రా॥
నా సర్వే నెం॥273/C 4.గుంటలు
గల పట్టా పాస్ బుక్ పోయినది
ఎవరికైనా దొరికినచో...
ఈ క్రింది పోన్ నెంబరుకు
సంప్రదించగలరు

బోనగాని సాంబయ్య తండ్రి జగ్గయ్య
గ్రా॥ పోచారం మం॥ పరకాల
జి॥ హనుమకొండ
సెల్ నెం : 9666450157



## రాత్రి మోడల్ కళాశాలలోకి యువకుడి ప్రవేశం కలకలం

### డిఇఓ విచారణ

చిట్యాల, అక్టోబర్ 26 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి రాత్రి కళాశాలలోకి వచ్చి కేక్ ఇచ్చి వెళ్లిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం ఈ నెల 24న రాత్రి గుర్తుతెలియని వ్యక్తి కేక్ పట్టుకొని కళాశాల లోకి ప్రవేశించాడు. విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో కళాశాల వార్డెన్ ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ కు తెలపడంతో శనివారం ఇన్ చార్జి ప్రిన్సిపల్ కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ సుమలత శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కళాశాలలో గుర్తు తెలియని యువకుడు ప్రవేశంపై సమాచారం అందడంతో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ శనివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య చిన్నదే అయిన రాత్రి పూట రావడం తీవ్రమైనదేనని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసు కుంటామని, యువకుడు రావడం దీనికి సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ శైలజ, ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఘటనపై స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ను వివరణ కోరగా కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన దృశ్యాల ప్రకారం అనుమాత నిందితుని అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్26 మేజర్ న్యూస్(సూర్య): ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి దివ్యాంగులు,వయోవృద్ధులు వివిధ రకాల సమస్యల పరిష్కారానికి మొత్తం (8) దరఖాస్తు లు సమర్పించగా, అందులో 4 డీఆర్డీఓ,3 సంక్షేమ శాఖ,1 సివిల్ సప్లైస్ లకు సంబంధించిన ఫిర్యాదులను ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది, వృద్ధులు,దివ్యాంగులు ఉన్నారు.



### కార్మికుల సంక్షేమం, ఆర్టిసి పరి రక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి**

పరకాల, అక్టోబర్ 26, మేజర్ న్యూస్: కార్మికుల సంక్షేమం, ఆర్టిసి పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని పరకా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. పరకాల బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు ఎమ్మెల్యే రేవూరి స్వయంగా బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన






తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టిసి కార్మికుల పై ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి




### అర్హులైన దళితులకు 12 లక్షలు మంజూరు చేయాలి

### ఎం.ఆర్.పి.ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్

గీసుగొండ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్న దళితులకు ఇచ్చిన హామీ మాత్రం అమలుకాలేదని ఎం.ఆర్.పి.ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధు బదులుగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన దళితులకు 12లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించిన సందర్భంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాట్లాడుతూ ప్రతి దళితుడు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తిస్థాయిలో పనిచేశారని,మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో అర్హులైన దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా 12లక్షల రూపాయలు మంజూరు చేయించి ,మాట నిలుపుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున సిఎం కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నమిండ్ల క్లమెంట్ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల బిక్షపతి ,ప్రధాన కార్యదర్శి కొంగర స్వామి,గీసుగొండ మండల అధ్యక్షుడు బరిగెల యాకోబు యూవసేన జిల్లా అధ్యక్షుడు కేదాసి ప్రేంసాగర్ ,మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిందని గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని రెండు పంటల నుండి ఊరిస్తున్న బోనస్, రైతు భరోసా. అసంపూర్తిగా ఋణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు అన్నారురైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రైతులకు క్షమాపణ చెప్పాలని, డిమాండ్ చేశారు. రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతున్నారని, యాసంగి, వానాకాలం పంటలకు రైతు భరోసా ఇవ్వలేదని, వరి పంటకు 500 బోనస్ ఇస్తానని చెప్పి మాట తప్పారని, మళ్ళీ ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ ఇస్తామని అనడం సిగ్గుచేటని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వ స్పందించని పక్షంలో రానున్న రోజుల్లో రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## అమరజీవ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి

### జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి




ఖానాపూరం అక్టోబర్ 26,సూర్య మేజర్ న్యూస్: అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి సందర్భంగా ఖానాపురం మండలంలోని అశోక్నగర్ గ్రామంలో జరిగింది. ఓంకార్ నిరంతరం పెద ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు చేసి నిరుపెదలందరికి ఫోడు భూములు ఇండ్లలోన్లు లక్షలమందికి సహాయం అందిచడం జరిగింది. ఆయన వర్ధంతి సందర్భంగా ఎంసీపిఐయూ పార్టీ జిల్లా కమిటి సబ్యుడు కలకోట్ల యాదగిరి,గౌర్రె సామేలు. కందిక యశోద. చింతల వెంకటమ్మ మొలుగురి ఎల్లమ్మ. కంధిక యాకయ్య.గడ్డం రాజు,కలకోట్ల శ్రీను,మేడి శ్రీను మిగత సబ్యులందరు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మునగాకు జోడింపు

### మునగాకులో పుష్కలమైన పోషకకాలు

### మండల విద్యాశాఖ అధికారిని సరళ



చెన్నారావుపేట అక్టోబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆదేశానుసారం, డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలంలో అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో పప్పుతో పాటు మునగాకును జోడించి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం మధ్యాహ్న భోజనంలో మునగాకును కలిపి వండించడంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇదే రకంగా వారంలో రెండుసార్లు పప్పు మునగాకును కలిపి వడ్డించాల్సిందిగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ సందర్భంగా ఎంఈఓ సరళ సూచించారు.అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో పప్పుతో పాటు మునగాకును జోడించడం ద్వారా అధిక స్థాయిలో కాల్షియం, ఐరన్, సి విటమిన్, పోలిక్ ఆసిడ్స్, మొదలగునవి పుష్కలంగా లభిస్తాయని, దీనివల్ల పిల్లలకు రక్తహీనత తగ్గించడానికి చాలా దోహదం అవుతుందన్నారు. అంతేకాక పోషకాలను ఈ మునగాకు ద్వారా అందించడం సులభమని జిల్లా కలెక్టర్ ఆలోచనకు చెన్నారావుపేట మండలంలోని అన్ని పాఠశాలలు విధిగా వారంలో రెండుసార్లు మునగాకును జోడించి వండిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ లు , ప్రతి గ్రామంలో గ్రామ సంఘం ప్రతినిధులు, వివోఏలు, బాధ్యతతో విజయవంతం చేశారని ప్రతివారం జరిగేటట్లుగా చూసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సీసీలు మంజుల, శ్రీలత, మాణిక్యం, సుజాత, వివో ఏలు రమేష్ ,లత, రమ, ఆమని, స్వరూప, అనిత, కుమారస్వామి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీ రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని శనివారం భూపాలపల్లి మండల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ గడచిన ఆరు సంవత్సరాలలో స్కాలర్షిప్స్, ఫీ రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల పైన బకాయిలు ఉన్నాయని, దీని వల్ల ఇంటర్ , డిగ్రీ చదువుతున్నటువంటి విద్యార్థులకు అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ లాగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు నిధులు విడుదల కాకపోవడం వల్ల సర్టిఫికెట్స్ తీసుకునే సమయంలో వేలకు వేలు ఫీజులు కట్టే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు .తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ , ఫీ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ కార్యదర్శి కామ్రేడ్ నిఖిల్ ఎస్ఎఫ్ఐ సంఘమిత్ర డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు



ఓరుగల్లు బాలోత్సవం-2024 పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): నేటి బాలలే రేపటి పౌరులని, భారత భవిష్యత్తు నిర్ణయించేది యువతరం మీదనే ఆధారపడి ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలో ని క్యాంప్ కార్యాలయంలో ఓరుగల్లు బాలోత్సవం-2024 రాష్ట్రస్థాయి డ్యాన్స్, పాటల పోటీల పోస్టర్ ఆవిష్కరణ చేశారు .

ఈ సందర్భంగా దొంతి మాట్లాడారు.మానసిక దృఢత్వం అలాగే పిల్లల్లో పోటీ తత్వం పెరగడం కోసం ఇలాంటి పోటీలను నిర్వహించడం చాలా మంచి విషయమని అన్నారు.అనంతరం గీతాంజలి గ్రూప్ ఆఫ్ చైర్మన్ వేముల పల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, వివిధ కళలో, రంగాల్లో ముందుండాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడం కోసం ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులందరూ పాల్గొని మీ టాలెంట్ నిరూపించుకో వాలని డాన్స్ మాస్టర్ సందీప్ కోరారు. నవంబర్ 9 ,10 తేదీలలో మండలంలో ని మహేశ్వరం - రామవరం లోని శివాని పబ్లిక్ స్కూల్ లో ఈ పోటీ కార్యక్ర మాలు నిర్వహిఇస్తున్నామని ,ప్రతి కళా రూపానికి మొదటి, ద్వితీయ ,తృతీయ బహుమతులు,అలాగే ప్రైజ్ మనీ కూడా ఉంటుందని, నవంబర్ 7 లోపు ఎంట్రీ ఫీజులు చెల్లించి ఈ కాంపిటీషన్లో మీ పేరు నమోదు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 9849 352263 లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్లు గిరగాని రాహుల్, శ్రీరామ్ కిరణ్ , ప్రిన్సిపల్స్ గూడూరు ప్రవీణ్ కుమార్, కొత్తపల్లి ప్రవీణ్ కుమార్, సురేందర్ ,రచయిత గాయకులు నెల్లుట్ల సుమన్, కాంగ్రెస్ నాయకులు కిరణ్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ఎన్నిక



చెన్నారావుపేట అక్టోబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): మండ లంలోని ఉప్పరపల్లి గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధు కర్ ను పార్టీ సభ్యులం దరూ కలిసి గ్రామ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ఎర్రజెండా అభివృద్ధికై నా పై నమ్మకంతో గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ



చెన్నారావుపేట అక్టోబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. శనివారం మండలంలోని కోనాపురం గ్రామంలోని పల్లె దవాఖానాను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రకాష్ ఆదేశాల మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె దవఖానాలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైద్య సిబ్బంది పల్లె దవఖానాలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట సిహెచ్ ఓ భద్రయ్య, సూపర్ వైజర్ సువార్త, ఎంఎల్ హెచ్ పి దయాకుమారి, ఏఎన్ఎం శ్వేత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి

మంగపేట, అక్టోబర్ 26, సూర్య(మేజర్ న్యూస్): కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి అన్నారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన కొమరం సౌజన్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జరిగిన దశ దిన కర్మలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి జయరాం రెడ్డి హాజరై మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం ,5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైబూబ్ ఖాన్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయ తుల్లా, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మండల సీనియర్



నాయకులు గాదె సమ్మయ్య, పూనెం రాములు, పూనెం సూరయ్య, నాగార్జున, పూనెం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి బిడ్డ వెడమ రాము వర్ధంతి

### కళలతో ఉద్యమ స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడు

### ఆదివాసీల పట్ల కాంగ్రెస్,బీజేపీ చిన్నచూపు

### ఆదివాసి తోటి తెగ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గుర్రం రఘు

గీసుగొండ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివాసి బిడ్డ,కొమురం భీం కుడి భుజమైన వెడ్మా రాము 37వ వర్ధంతిని ఆదివాసీలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు.అనంతరం ఇటీవల అకాల మరణం చెందిన గస్సాడి నృత్య కళాకారుడైన పద్మ శ్రీ కనక రాజుకు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా గుర్రం రఘు మాట్లాడుతూ ఆదివాసీ తోటి తెగలో పుట్టి,కొమురంభీమ్ సహచరుడై , ఆదివాసీ హక్కుల ఉద్యమం నడిపిన సాంస్కృతిక కళా నాయకుడు రాము అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. నిరంకుశపాలనకు , మనిషిగా బ్రతికే హక్కులను కాలరాసే నేటి ఆధునిక అధికార దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా కాలక్రమంలో నేటికీ అనునిత్యం పోరాటమే ఆదివాసీల అస్తిత్వ ఉద్యమమని, పోరాటంకోసమే పుట్టాడేమో అనే ఆదివాసీ ధృవతార కొమురంభీం అన్నారు.వెడ్మ రాము ఆదివాసీ తోటి (బిర్దుగోండు) లో పుట్టడం తోటి తెగ జాతికే గర్వకారణమన్నారు.1914 సంవత్సరంలో జన్మించి 16 వ ఏట పెళ్లి చేసుకుని కొమురం భీమ్ పోరాటం ఉధృతం అయ్యాక అతనితో పనిచేసి ఉద్యమానికి చేరువయ్యారని పేర్కొన్నారు.బానిస బ్రతుకుల విముక్తి కొరకు తన (కింక్రీ)కళానైపుణ్యంతో తన గోండుజాతి రాజుల రాచరిక చరిత్ర,ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ఆదివాసీలు ప్రకృతి ఆరాధకులని గూడెం గూడెం కు తిరుగుతూ ఆదివాసులను జాగృతం చేసి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని కొనియాడారు.కొమురం భీమ్ తదనంతరంస్వాతంత్ర్యం వచ్చాక ఆదివాసీ సంస్కృతులను, ఆచార వ్యవహారాలు కాపాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం పంపించిన ప్రతినిధి హైమండార్ఫ్ సమక్షం లో గొండి భాషలో పాడిన మూలవాసుల చరిత్ర, సంస్కృతీని వీడియో డాక్యుమెంటరీ చేయించేలా బ్రిటిష్ ప్రభుత్వానికే ప్రేరణ కలిగించేలా చేశాడని అన్నారు.ఇలాంటి మహనీయుడు 1987 అక్టోబర్ 26 న మరణిస్తూ తన ఆశయ సింద్ధాంతాన్ని మనకు అందించి వెళ్ళాడని,జాతి బిడ్డలమైన ఆదివాసీలకు నాగరికత సమాజంలోకి వచ్చాక ప్రజాస్వామ్య పాలనలోకి ఉండి కూడా ఇంకా ఆదిమ తెగల వ్యక్తులుగానే జీవిస్తూ అనాగరింగానే ఉన్నట్లు పేర్కొన్నారు.వారు నింపిన పోరాటతత్వాన్ని అలవర్చుకుని,హక్కులు సాధించుకుని సామాజిక సమానత్వం సాధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.75 ఏళ్ళ భారత దేశ పాలనలో కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు



పటిష్టమైన ఈ దేశ రాజ్యాంగం అందించిన హక్కులను ఆదివాసీల పట్ల అమలు పరచడం లో అలసత్వం ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు.అభివృద్ధికి నోచుకోని ఆదిమ తెగలను ప్రత్యేక పి.వి.టి.జి లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.గుర్రం మధు, సోయం కృష్ణ,సమన్వయ కమిటీ సభ్యులు గెడెం రవీందర్,సోయం రాజేందర్,సంఘం సభ్యులు గెడెం కార్తీక్, గెడెం భగత్, షెడిమాకి రంజిత్ ,స్థానిక సంఘం సభ్యులు మడావి సత్యనారాయణ,గుర్రం మహేందర్ ,గుర్రం సారయ్య, గుర్రం భాస్కర్,హరీష్,సారంగపాణి, భిక్షపతి, సమ్మయ్య,స్వామి,రమేష్,వెంకటయ్య,శ్రీనివాస్,సాయికృష,వంశీ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించవద్దు

### మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య

స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 26,మేజర్ న్యూస్(సూర్య): రైతులు దళారులను ఆశ్రయించవద్దని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులకు ఇబ్బంది లు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సిఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమా న్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న వడ్లకు,దొడ్డు వడ్లకు వేరు వేరు కొంటర్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా తాటికొండ గ్రామంలో సాధన గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జ్ డీపీఎం కవిత ప్రారంభించారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రనికి తీసుకువచ్చి మద్దతుధరతో పాటు బోనస్ పొందాలని కవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, ఏపీఎం కడారి కుమారస్వామి,జిల్లా నాయకులు దుంపల పద్మారెడ్డి, ఇంద్రసేనారెడ్డి ,భేతి రత్నాకర్ రెడ్డి,పండుగ భద్రి,ఏఈవో శ్రావణి,శ్రీ వెంకటేశ్వర గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు మాచర్ల స్రవంతి,సాధన గ్రామైక్య సంఘం అధ్యక్షు రాలు ఎం.స్వప్న,బుక్ కీపర్ యమునా, ఎం.లక్ష్మీ,జి.రమ ,వి.స్వప్న,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## నికు తోడుగా మేమున్నాం మిత్రమా.!

### 1994 - 95 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఔదార్యం

### అట్ల చంద్రమౌళి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



కమలాపూర్ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలో పూర్వ విద్యార్థులు తమ బాల్య స్నేహితుడు కష్టాల్లో ఉన్నాడని తెలుసుకొని ఆర్థిక సాయం అందించి గొప్ప మనసును చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన అట్ల చంద్రమౌళి కి అతని బాల్య స్నేహితులు 28 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన అట్ల ఎల్లయ్య - కొమురమ్మ దంపతులు అనారోగ్య కారణాలతో 20 రోజుల వ్యవధిలోనే ఒకరి తర్వాత ఒకరు మృతి చెందారు. దీంతో అట్ల చంద్రమౌళి కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. విషయం తెలుసుకున్న చంద్రమౌళి బాల్య స్నేహితులు కష్టాల్లో ఉన్న ఆయన కుటుంబాన్ని చూసి చలించిపోయి తమ వంతుగా ఎంతో కొంత సాయం అందించాలని 1994 - 95 జెడ్ పి ఎస్ ఎస్ టెన్త్ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 28 వేల రూపాయలు అట్ల చంద్రమౌళికి అందజేసి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 1994 - 95 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పుల్ల శోభన్ బాబు, రాంబాబు, మహేందర్ రెడ్డి, శివకుమార్, లింగయ్య, లక్ష్మణ్, చంద్రశేఖర్,సుధాకర్, కుమారస్వామి, రాజ్ కుమార్, సతీష్, రమేష్ తదితరులు ఉన్నారు. ఆర్థిక కష్టాల్లో ఉన్న బాల్య స్నేహితుని కష్టాల్లో పాలు పంచుకున్న అట్ల చంద్రమౌళి స్నేహితులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మంచి నీటి సహాయకులకు ముగిసిన శిక్షణ కార్యక్రమం



చెన్నారావుపేట అక్టోబర్ 26 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలోని మంచినీటి సహాయకులకు గత నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలోని సమావేశ మందిరంలో చివరి రోజు సింగిల్ ఫేస్, త్రీఫేస్ మోటార్లు, పానల్ బోర్డు, విద్యుత్ పరికరాల మరమ్మత్తుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంచినీటి సహాయకులకు అవగాహన కల్పించారు. అనంతరం మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట డివిజన్ డిఈ దేవేందర్ రెడ్డి, చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, చెన్నారావుపేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణదీర్, గ్రిడ్ ఏఈ వంశీ, గ్రామాలలోని మంచి నీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

నర్సంపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని అయ్యప్ప దేవాలయం శివార్లలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం పోలీసులు దాడి చేశారు. సంఘటన స్థలం లో పేకాట ఆడుతున్న గౌడిశాల కాంతయ్య గౌడ్,అంగోత్ వెంకన్న, బత్తుల కుమార్ ,దండు వేణు లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూపాయలు 3560 , 4 మొబైల్ ఫోన్లు, పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్ ఐ రవికుమార్ తెలిపారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వేలేరు మండల టిపిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గా గంటె సదయ్య

### టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా హరిలాల్



వేలేరు అక్టోబర్ 26 సూర్య న్యూస్: వేలేరు ప్రాథమిక పాఠశాలలో మండల కమిటీ ఎన్నిక కోసం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ వేలేరు మండల శాఖకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ ఎన్నికలకు ముఖ్య అతిథిగా వచ్చిన టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ధనిక, పేద వర్గాల పిల్లలందరూ ఒకే దగ్గర కూర్చొని చదువుకునే కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధానం ద్వారా బడిఈడు పిల్లలందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్య అందుతుంది. తద్వారా సమ సమాజ స్థాపనకు జరుగుతుందన్నారు.కేజీబీవి టీచర్లకు మరియు ఎస్ ఎస్ ఎ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేలు ను వెంటనే ప్రకటించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ ను కెటాయించాలని,సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు....

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

## కాటారం సబ్ డివిజన్ కబడ్డీ టోర్నమెంట్

### డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్



కాటారం, అక్టోబర్ 26, మేజర్ సూర్య న్యూస్: భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 29, 30 తేదీల్లో జరిగే కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని యువత పెద్ద మొత్తంలో వచ్చి పోటీల్లో పాల్గొవాలని కాటారం సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. యువత క్రీడల్లో ముందుకు రావాలని దీపావళి సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. మొదటి బహుమతి 10000 ,ద్వితీయ బహుమతి 5000 రూపాయలు అని తెలిపారు. ఎంట్రీ ఫీజు 300 స్థలం కాటారం గురుకులం క్రీడ మైదానంలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సబ్ డివిజన్ మండల ప్రజలు సంబంధించి యువత అందరూ పాల్గొని కోరారు. ఈ కార్యక్రమాన్ని యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంప్రదించవలసిన నెంబర్ 9652326215 ఈ కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఈశ్వర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

### మైలారం గ్రామంలో అజిత్ పత్తి క్షేత్ర ప్రదర్శన




గణపురం అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:అజిత్ కంపెనీ ఆధ్వర్యంలో అజిత్ 900 బిజీ టు అనే కొత్త రకం పై భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన బి.మొగిలి పంట పొలంలో శనివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్ టి.సురేష్ మాట్లాడుతూ ఈ అజిత్ 900 అనే రకం ఏపుగా పెరిగి బరువైన పెద్ద కాయలను కలిగి ఎక్కువ కాస్తుందని పత్తి తీయడం కూడా సులువుగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిఎం సి హెచ్ శ్రీనివాస్ జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ లో శ్రమదానం

చిట్యాల, అక్టోబర్ 26 మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్ ముందు పిచ్చి మొక్కలు, చెట్లతో అపరిశుభ్రంగా ఉండడంతో శనివారం శ్రమదానం చేసి శుభ్రం చేశారు. స్థానిక సీఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలో ఉన్న మొక్కలను చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ వ్యక్తి గత శుభ్రత తోపాటు పరిసరాలతో శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ యాకయ్య సురేందర్, కానిస్టేబుల్స్ అస్లాం నవీన్, లాల్ సింగ్, లింగన్న, సందీప్, నాగరాజు, మహిళ కానిస్టేబుల్స్ కోమల, మమత, హోంగార్డ్ ప్రసాద్, రాజయ్య పాల్గొన్నారు.

## చిల్లర కాంటాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):చిల్లర కాంటాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు.శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆమె మార్కెట్ పాలక మండలితో కలసి ట్రేడర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మార్కెట్ లైసెన్స్ తీసుకుని వర్తకం చేయాలన్నారు.లేనిచో నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్,మార్కెట్ డైరెక్టర్లు,ట్రేడర్స్ పాల్గొన్నారు.

## రైతులకు డబ్బులు చెల్లించే వంతవరకు మిల్లును తెరవద్దు

### కలెక్టర్ ను కలిసిన బాధిత రైతులు

చిట్యాల, అక్టోబర్ 26 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతుల డబ్బులు తిరిగి చెల్లించేంత వరకు కాకతీయ కాటన్ మిల్లును తెరిపించవద్దని కోరుతూ శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ను బాధిత రైతులు కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ కనక శేఖర్ లకు బాధిత పత్తి రైతుల సమస్యలను పరిష్కరించేంత వరకు కాకతీయ కాటన్ ఇండస్ట్రీస్ మిల్లు ఓపెనింగు నిలిపి వేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వనైనది. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 110 మంది రైతులు దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం పత్తిని అమ్మడం జరిగిందని దాని యాజమాన్యం మాకు డబ్బులు చెల్లించకుండా కాల యాపన చేస్తూ ప్రామిసర్ నోట్లు రాసిచ్చాడని చెప్పారు. మరికొందరికి పత్తిల పట్టీలు అలాగే ఉన్నాయని బ్యాంక్ చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు సంవత్సరాల క్రితం యూనియన్ బ్యాంకు లోన్ ప్రీమియం చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు మిల్లును సీజ్ చేసి రెండు సంవత్సరాల తర్వాత రైతులకు తెలియకుండా వేలం వేశారని బాధిత రైతులు ఆకుల రవీందర్, పబ్బ రవీందర్, భాషా బోయిన రాయకొమురు, చిలకల సదానందం, సాదుల రాజు, కొత్తూరి నర్సింహారెడ్డి, ర్యాకం భాగ్యమ్మ, మాచర్ల సంజీవ్, తదితర రైతులు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వేడుకున్నారు. వేలం వేసిన విషయం తెలిసిన తర్వాత కొత్త యాజమాన్యం వద్దకు వెళ్లి కాటన్ కాకతీయ కాటన్ మిల్ వారు మాకు డబ్బులు ఇవ్వాలి మేము మిల్లు చూసి పత్తి అమ్మడం జరిగింది ఎవరు మాకు డబ్బులు చెల్లిస్తారని అడిగితే మాకు మీకు ఎలాంటి సంబంధం లేదని మమ్మల్ని వెళ్లగొట్టాడని బాధిత రైతులు గోడు వెళ్లబుచ్చుకున్నారు. డబ్బుల విషయమై పాత యాజమాన్యం వద్దకు వెళ్లి అడగగా నా యొక్క మొత్తం ఆస్తులను బ్యాంకు వారు జప్తి చేసి అడ్డ దారిలో మిల్లును కొనుగోలు చేసి వారితో కుమ్మక్కై సగం ధరకే దక్కించుకున్నారని పాత యాజమాన్యం చెప్తుందని వారు చెప్పారు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలు దాటుతున్న మాకు డబ్బులు చెల్లించలేదని 110 మందినే రైతుల డబ్బులు చెల్లించే దాకా మిల్లును తెరిపించ కుండ మాకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకున్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా సోమ మల్లారెడ్డి ఎన్నిక



గోవిందరావుపేట, అక్టోబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య): సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సోమ మల్లారెడ్డి ఎన్నికయ్యారు. శనివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల మహాసభ రెండవ రోజు గుండు రామస్వామి, కొట్టం కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాసభకు ఎన్నికల పరిశీలకులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, పొదిళ్ల చిట్టిబాబు, రత్నం రాజేందర్ హాజరయ్యారు . అనంతరం మండల మహాసభలో 22 గ్రామాలకు సంబంధించిన 200 మంది ప్రతినిధులు 18 మంది గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలపై చర్చించారు అనంతరం నూతన మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు ఈ సందర్భంగా హాజరైన ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శిగా సోమ మల్లారెడ్డిని మండల కమిటీ సభ్యులుగా తీగల ఆగిరెడ్డి, కడారి నాగరాజు, అంబాల మురళి, గుండు రామస్వామి, గుండు లెనిన్, గొంది రాజేష్, కాప కోటేశ్వరరావు, ముమ్మడి ఉపేంద్ర చారి, క్యాతం సూర్యనారాయణ, సామ చంద్రారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, డాక్టర్ ఐలయ్య, కొట్టెం కృష్ణారావు, వంక నాగేష్, కన్నోజు సదానందం, మహేందర్, రాజు, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, పిట్టల అరుణ్, సిరిపల్లి జీవన్, ఎండి అంజాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి పార్టీ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నేడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గౌరీ శంకర వైభవ ప్రాంతీయ సదస్సు

### ముఖ్యఅతిథిగా ఇరుకుల్ల రామకృష్ణ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్

### విశిష్ట అతిథిగా మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూర్ అక్టోబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ పట్టణంలోని రామ ఉపేందర్ ఫంక్షన్ హాల్ లో వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పొద్దుటూరు గౌరీ శంకర వైభవం పేరుతో పొద్దుటూరు సేవా పురస్కారాలు కార్యక్రమం జరపబడుచున్నది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇరుకుల రామకృష్ణ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు పాల్గొనుచున్నారు. విశిష్ట అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హాజరవుతున్నారు. కార్యక్రమంలో పొద్దుటూరి గౌరీ శంకర్ ద్వారా జరిగిన కార్యక్రమాలు గురించి తెలుపుతూ విశిష్ట అతిరథ మహారధులు కార్యక్రమానికి వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయగలరు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల అనిల్ కుమార్ మచ్చ సురేష్ దారం గాయత్రి దాస సాయితేజ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డాక్టర్ పల్లాల పృథ్వీరాజ్ రివార్డ్ కమిటీ కన్వీనర్ గా వజినేపల్లి అనిల్ కుమార్ అందరూ జయప్రదం చేయగలరు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

### టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్



కేసముద్రం,అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు సైతం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని టీపీటీఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. శనివారం సురేందర్ మాట్లాడు తూ. .ప్రాథమి కోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు . సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కాదా..? అని ఆయన ప్రశ్నించారు . సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల పట్ల ఇంత చులకన భావం సరికాదని,వారికి ఓటు హక్కు కల్పించకపోవడం వారిని అవమానించినట్టే నని,ఇలా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అని సురేందర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల సంఖ్య ఎక్కువగా ఉంటుందని ఫలితంగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ సంఖ్య ఎక్కువగానే ఉంటుందని , అధిక సంఖ్యలో ఉన్న ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఇవ్వకపోవడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాథమిక పాఠశాలల సమస్యల మీద గాని ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ సమస్యలపై గాని శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించేది ఉపాధ్యాయ ఎమ్మెల్సీనే అని, ఈ ఎమ్మెల్సీ బాధ్యత తీసుకోవాలంటే ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల మద్దతుతో గెలిచినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని ,అప్పుడు మాత్రమే గెలిచిన ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు బాధ్యత గా వ్యవహరిస్తాడని , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన అన్నారు.ఇప్పటికైనా అన్ని రాజకీయ పక్షాలు ఈ అవసరాన్ని గుర్తించి ఎన్నికల సంఘంకు నివేదించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఇప్పించడానికి తమ వంతు కృషి చేయాలని గుండు సురేందర్ కోరారు.

# అమరవీరులను స్మరించుకుంటూ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు





## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):-పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాళ్ళో భాగంగా శనివారం మహబూబాబాద్ ఎల్లంపేట్ క్రాస్ రోడ్డు వద్ద మైదానంలో పోలీస్ శాఖపరమైన క్రికెట్ టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది.శనివారం తొర్రుర్ సబ్ డివిజన్ పోలీస్ టీం మరియు పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏ.ఆర్ టీం మధ్యలో అట కొనసాగింది.మొదట బాటింగ్ ఎంచుకున్నా తొర్రుర్ టీం 10 ఓవర్లకు 65 పరుగులు తీయగా ఏ.ఆర్ టీం 68 పరుగులు తీసి విజయం సాధించింది. ఆదివారం ఉదయం మిగతా టీమ్స్ మధ్యలో క్రికెట్ ఉంటుందని గెలిచిన వారు ఫైనల్స్ ఆడటం జరిగితుందని ఎస్పీ తెలిపారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాళ్ళో భాగంగా వారిని స్మరించుకుంటూ పోలీస్ శాఖ పరంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.



# నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు పెట్టిబడి తక్కువ దిగుబడి ఎక్కువ




## -నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్

కొత్తగూడ, అక్టోబర్ 26 (మేజర్ న్యూస్ (సూర్య)నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు పెట్టుబడి తక్కువ దిగుబడి- ఎక్కువ వస్తుందని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్ అన్నారు. శనివారం రోజున మండలంలోని లడాయిగడ్డ గ్రామానికి చెందిన కుస వెంకటయ్య అనే రైతు పొలం లో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏ ఎస్ ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడంతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. యొక్క సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ యొక్క సంధ్య వరి వంగడం ఒక్క గొలుసుకు 450 గింజలు కలిగి ఉంటుందని అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత 50 సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని ఈ యొక్క విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు. యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు 150 మంది రైతులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక డీలర్ లూనావత్ జగన్, కొత్తగూడ టీ ఎఫ్ ఏ రాజ్ కూమార్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా అలవాల సత్యవతి ఎన్నిక



గార్ల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రము లోని వర్తక సంఘం భవనంలో శుక్రవారం సీతారాం ఏచూరి నగర్ సూర్ణపు సావిత్రమ్మ ప్రాంగణంలో జరిగిన ఆ పార్టీ 9 వ మండల కార్యదర్శి గా అలవాల సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పే మహాసభ లో ఎన్నుకున్నట్లు తెలిపారు.

**సత్యవతి ఉద్యమ ప్రస్థానం**

నూతన కార్యదర్శిగా ఎన్నికైన అలవాల సత్యవతి గార్ల లో పుట్ట కోట బజార్ లో 1983లో ప్రజానాట్యమండలి లో కళకారుణిగా ఉద్యమ ప్రస్థానం మొదలు కాగా పార్టీ సభ్యులు గా ఉన్న తన తండ్రి కృష్ణ మూర్తి బతుకుదేరువు కోసం ఖమ్మం వెళ్ళగా 1985లో ఐద్వా ఖమ్మం పట్టణ కమిటీ సభ్యురాలిగా ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పని చేశారు. 1998 లో పాండురంగ పురం లో పార్టీ సభ్యత్వం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యురాలుగా ఖానాపురం హవేలీ లో పూర్తి కాలం కార్యకర్తగా పని చేశారు.మరలా సొంత మండలానికి వచ్చి ఐద్వా మండల కార్యదర్శిగా ఇల్లందు డివిజన్ అధ్యక్షులు గా సిపిఎం ఇల్లందు డివిజన్ కమిటీ సభ్యురాలుగా,మేజర్ పంచాయితీ 7 వ వార్డు సభ్యురాలుగా సిపిఎం నుండి గెలిచారు.ఇటు తండ్రి కుటుంబం అటు అత్త సుభద్రమ్మ కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో పని చేశారు. 1983లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కె.ఎల్.నరసింహరావు చే ఆదర్శ వివాహం చేసుకున్న భర్త ఎ.రామకృష్ణ డివైఎఫ్ ఐ,పి ఎన్ యం,సిపిఎం నాయకులు గా కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ సత్యవతి కి తోడ్పాటును అందిస్తున్నారు.సిపియం మండల మొదటి తరం నాయకురాలు అలవాల సుభద్రమ్మ వారసురాలు గా ఉద్యమం లో పని చేస్తున్న సత్యవతి ప్రస్తుతం ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు గా పని చేస్తూ నూతన మండల కార్యదర్శి గా ఎన్నికైనారు

# మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

## తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్



కురవి అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈనెల 25 భద్రాచలంలో ప్రారంభమైన మాలల మహా పాదయాత్రకు మాల జర్నలిస్టులు మద్దతు ఇవ్వాలని తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్ పిలుపునిచ్చారు. కురవి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..,మాల మహానాడు చేపట్టిన పాదయాత్రకు మాల జర్నలిస్టులు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్ర వచ్చే నెల 2న ఎడ్జెర్ల కురవి, మహబూబాద్ లో జరుగు పాదయాత్రకు మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, తెలంగాణ మాల జర్నలిస్ట్ ల అసోసియేషన్ కురవి మండల అధ్యక్షులు గండమాల రోషయ్య, కార్యదర్శి కమటం నాగేశ్వరరావు, మాల మహానాడు జిల్లా నాయకులు కలుగుర నాగరాజు పాల్గొన్నారు.

# 317 జీవో కమిషన్ నివేదికను బహిర్గత పరచాలి- టిపిటిఎఫ్





**కొత్తగూడ అక్టోబర్ 26 (మేజర్ న్యూస్ (సూర్య)**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ పాఠశాల భౌతిక వసతులకు సంబంధించిన మరియు ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్. 317 కమిషన్ నివేదికను బహిర్గతపరిచి, సాధ్యసాధ్యాలను ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, నష్టపోయిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా పిఆర్సి ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఇటీవల నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కంకణ బద్ధులై, నిస్వార్ధంగా పనిచేస్తూ విద్యార్థినీ, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన సమీకృత గురుకుల విధానంపై విద్యావేత్తలతో చర్చ జరిపి, అన్ని కులాల అన్ని మతాల పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధంగా సమీకృత గురుకుల నిర్మాణం ఉండాలని అప్పుడే జాతీయ సమైక్యత విలువలు పరిరక్షించబడతాయని వారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మరణ శాసనంగా మారిన సిపిఎస్ విధానం రద్దు చేయాల ని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల రమేష్, మేడ నరసింహారావు, సబ్ కమిటీ సభ్యులు హెల్ది యాదగిరి, లూనావత్ రవి, కొప్పుల రేణిశ్వర్, గుగ్గల సూర్యనారాయణ, మహబూబాబాద్ సబ్ కమిటీ సభ్యులు సోమ రవి, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను విజయవంతం చేయాలి



## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ- గంగారం- గూడూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం

కొత్తగూడ అక్టోబర్ 26( మేజర్ న్యూస్ (సూర్య)భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన గోదావరిలోయ సాయుధ ప్రతిఘటన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల స్మారక బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గంగారం గూడూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రతిఘటన సాయుధ పోరాటాన్ని నిర్మించి ప్రజలకు పోడు భూములను పంచి పెట్టి, ఆదివాసి గిరిజన పేద పోడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల కోసం అసమాన త్యాగాలు చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలకు పునరాంకితం అవుతూ నవంబర్ 7న పాకాల కొత్తగూడం మండల కేంద్రంలో జరుగు కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభకు వర్తక వాణిజ్య వ్యాపార యాజమాన్యాలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఉద్యమ శ్రేయోభిలాషులు ఆర్థికంగా హార్దికంగా కరించాలని కోరారు.

ఈ యొక్క కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో, యుగంధర్, పసునూరి రాజమల్లు,పిట్టల దేవేందర్, మంగన్న, రాసమల్ల శ్రీను, ఈసం రామస్వామి, రామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

శాయంపేట,అక్టోబర్ 26,( సూర్య న్యూస్ ): మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెంచాల ఆగయ్య జనగామ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న శాయంపేట మండల మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆగయ్య భౌతికకయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రకాడ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, బిఆర్ఎస్ నాయకులు కిష్టయ్య, ఇమ్మడిశెట్టి రవీందర్, సదానందం, సావాసి రమేష్, పెద్దిరెడ్డి వేణు, అమ్మ అశోక్, కోగిల తిరుపతి,సుధాకర్, కరణ్ బాబు తదితరులు ఉన్నారు.



# వైద్యం వికటించి బాలిక మృతి

తొర్రూర్ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామంలో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం ఏనకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ ఐశ్వర్య తండ్రి రమేష్ 16 సంవత్సరాలు గల అమ్మాయికి గత పది రోజులు నుండి తీవ్రమైన జ్వరం రావడం తో మొదట వెలిశాల లో ఆర్ఎంపి వద్ద ట్రీట్మెంట్ చేయించు కున్నప్పటికి నయం కాకపోవడం తో శుక్రవారం రోజున హరిపరాల లోని చెన్న సారయ్య ఆర్ఎంపి వద్ద ట్రీట్మెంట్ చేయించుకోగ తక్కువ కాకపోవడం తో వారి తల్లి తండ్రులు మెరుగైన వైద్యం కోసం తొర్రూర్ కీ తీసుకురాగా మార్గ మధ్యలో రాత్రి 8 గంటల సమయంలో చనిపోయినది అని మృతురాలి తండ్రి బానోత్ రమేష్ తొర్రూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతురాలి మరణం పై తగు దర్యాప్తు చేయడం జరుగుతుంది అని తొర్రూర్ ఎస్ ఐ జి ఉపేందర్ తెలిపినారు.

## ప్రకృతి పద్ధతిలో సాగుచేసిన పంటలను పరిశీలించిన వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు



కేసముద్రం,అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం తాళ్ళ పూసపల్లి గ్రామంలో నూకల రఘునాథ రెడ్డి,అభినవ రెడ్డి ఫౌండేషన్ సేంద్రీయ సాగు శిక్షణ కేంద్రం లో జాతీయ అవార్డు గ్రహీత సోల్లెటి జైపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి పద్ధతిలో సాగు చేస్తున్న షేడ్ నెట్లో బిందు సేద్యం క్రింద గోబ్యాక్ పద్ధతి లో ఎలాంటి మన్ను లేకుండా కోకోపీట్, వర్మి కంపోస్టు లను వాడి సాగు చేయు మేఘాలయ నుండి తీసుకువచ్చిన లగూడం రకం పసుపు పంట, పాలిథిన్ మల్చింగ్ కింద్ర సాగు చేస్తున్న మిరప పంటలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన వరంగల్ - వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ (హనర్స్) నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు శనివారం సందర్శించారు.జైపాల్ రెడ్డి, పెండెం వెంకన్న , సేంద్రియ సాగు గురించి తెలిపారు.ఈ సందర్బంగా విద్యార్థినిలు పి.అంజలి, బి.చరిత, బి.దీప్తి, ఎస్ .జ్యోతి,వి.నందిని, గంగోత్రి, పి.పూజిత తాము రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్పీరియన్స్ ప్రోగ్రాం లో భాగంగా టీంగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రోగ్రాం కి వెళ్ళిన చోట రైతులు సహకరిస్తునట్లు వారు తెలిపారు.

## పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



మొగుళ్లపల్లి అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్లపల్లి మండలం లోని రంగపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రామారావు సూచన మేరకు 50 కిలోల బియ్యం అందజేశారు. రంగాపూర్ గ్రామంలో మరణించిన లోకులబోయిన మహేందర్ , కొలిపాక రాజేందర్ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాలకు బియ్యం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట సందీప్ కుమార్, బాల్త రమేష్, గాలి సుధాకర్, వెల్లండి చంద్రమౌళి, చిలువేరు సదయ్య, మోత్కూర్ లింగమూర్తి, అందజేశారు. ఈ సందర్భంగా ఆకుతోట సందీప్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రతి వ్యక్తికి వెన్నంటి ఉండే నిలిచేది పి ఆర్ ఆర్ ఫౌండేషన్ అని, తెలిపారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్





### డాక్టర్ వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ శివ నగర్‌లో అనర్హత కలిగిన రెండు క్లినిక్‌లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాము

వరంగల్ ప్రతినిధి అక్టోబర్26 మేజర్ న్యూస్(సూర్య) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ తన సిబ్బందితో కలిసి శివనగర్ లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు ఫోర్ట్ వరంగల్ లో ఆర్ఎంపి క్లినిక్ ను తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది.వీరు అర్హత లేకుండా,రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ లను నిర్వహిస్తున్నందుకు వీరిపైన చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మని తెలిపినారు.ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు.జిల్లాలో అన్ని క్లినిక్ లు,ల్యాబ్ లు,అన్ని రకాల హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు,కంటి దావకానలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు.లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్స్ ఆయుష్ సెంటర్లను తనికీ చేసి అనర్హత వాటి పై చర్యలు ఉంటాయి.ఆర్ఎంపీలు, పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని,వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఇంజెక్షన్లు,సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు.విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా %ఖీవీ+జు% టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు. ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజబుల్ గా మాత్రమే వ్రాయాలని కోరారు.ప్రతి ఆసుపత్రుల వసూలు చేయి ఫీజుల వివరములు తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలి. రోగుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశుభ్రత,సౌకర్యాల ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఇంస్టిట్యూట్ లో పని చేసే వైద్యుల రిజిస్ట్రేషన్ నంబర్లు,విద్యార్హతలు రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు.ప్రతి హాస్పిటల్,నర్సింగ్ హోమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుందని అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబందనలకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షంలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని,జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రిలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు.మలేరియా డెంగ్యూ టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు.జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్ లను ఆస్పత్ర లను తనికీ చేసే అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎస్ ఓ విజయలక్ష్మి,ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల చెంతకే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్

కురవి, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వృద్ధులు.వికలాంగులకు వారి నివాసానికి వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.మాజీ జడ్పీటిసి అంబటి వీరభద్రం గౌడ్ అన్నారు.శనివారం కురవి మండలం నల్లెల్ల గ్రామం లో కురవి,సీరోలు మండలాల లోని పలు గ్రామాల లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వీరభద్రం గౌడ్ మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అదేశాల మేరకు 33 మంది లబ్ధిదారులకు రూ.13.95.500 ల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అయన తెలిపారు.త్వరలో లబ్దిదారుల ఇంటి వద్దనే కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో వృద్దులు.వికలాంగులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలన లో పేద ప్రజలందరిని కాంగ్రెస్ పార్టీ అదుకుంటుందని అంబటి వీరభద్రం గౌడ్ అన్నారు..కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీ కాంత్.. సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు,జెర్రిపోతుల మహేష్,ఇస్లావత్ సుధాకర్,యూత్ నాయకులు కొర్ని అనిల్, దయ్యాల శ్రీధర్..గాండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న ముదిరాజుల పెద్దమ్మ తల్లి గుడి



మొగుళ్ల పల్లి అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య ) ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడి అంగరంగ వైభవంగా ముస్తాబవుతుంది. మండల కేంద్ర నుంచి పరకాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఈ గుడి నిర్మాణం అత్యున్నతంగా ముస్తాబవుతుంది. మొగుళ్లపల్లి గ్రామ ముదిరాజులందరూ ఒకే తాటిపై వచ్చి ఒకే సంకల్పంతో తమ కుల దైవమైన పెద్దమ్మతల్లిని నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టి, నేడు మండలంలో ఎక్కడలేని విధంగా గుడి నిర్మాణ%శీ% చేపట్టి పెద్దమ్మ తల్లిని ప్రతిష్ఠించేందుకు శ్రీకారం చుట్టారు. ఏది ఏమైనా ఇలాంటి దేవత గుడి నిర్మాణం చేపట్టడం కోసం సంకల్పించడం పట్ల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## పోలీసుల అనుమతులతోనే బాంబుల దుకాణాలను నెలకొల్పాలి



హసన్పర్తి, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య). హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామ ప్రజలకు, దుకాణదారుల దీపావళి పండుగ పురస్కరించుకుని ఎవరైనా బాంబుల దుకాణాలను ) నెలకొల్పదల్చినవారు ముందస్తుగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని హసన్పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. అన్ని రకముల ప్రభుత్వా అనుమతులు తీసుకున్న తర్వాతనే అట్టి దుకాణాలను నిర్వహించవలన్నారు. ఎవరైనా పోలీసు వారి ముందస్తు అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను నిర్వహించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. ప్రజలు ఇలాంటి దుకాణాలను గుర్తించినచో 100 కాల్ ద్వారా పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## ఆదర్శ పాఠశాల సమస్యలను పరిష్కరించండి

### పాఠశాల ఉపాధ్యాయ బృందం

### పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత



నెల్లికుదురు అక్టోబర్26మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆదర్శ పాఠశాలలోపలు సమస్యలు ఉన్నాయంటూశనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలోమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళినాయక్ నిఆదర్శపాఠశాల ఉపాధ్యాయులు కలిసి సమస్యలపైవినతి పత్రం అందజేశారు.అనంతరం వైస్ ప్రిన్సిపాల్ నూరుద్దీన్ మాట్లాడుతూఆదర్శ పాఠశాల ప్రహరీ గోడ ఒకవైపు అసంపూర్తిగా,పాఠశాలలోనిసిసి రోడ్డుసౌకర్యం లేదని,పాఠశాలలో నీటి సౌకర్యానికిసౌకర్యం లేదని,మిడ్ డే మీల్స్ సంబంధించిన కిచెన్ షెడ్లేదని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం టి సతీష్,డి సక్రం రాథోడ్,టి రామనరసయ్య ఉన్నారు.

# మతోన్మాద దోపిడీ విదానాలకు ప్రత్యామ్నాయ మార్గమే మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం



### పార్టీ కేంద్రకమిటీ సభ్యులు గోనె కుమారస్వామి

శాయంపేట, అక్టోబర్ 26, ( సూర్య న్యూస్ ) :దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయంమార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక మార్గమని, అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎం సి పి ఐ(యు) మాత్రమేనని కేంద్రకమిటి సభ్యులు గోనె కుమార్ స్వామి అన్నారు.మండల కేంద్రంలో ఎం సి పీ ఐ (యు) పరకాల డివిజన్ కార్యదర్శి నీల రవీందర్హూ అధ్యక్షతన ప్రస్తుత రాజకీయాలు, మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్16వ వర్ధంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ముందుగా ఓంకార్ చిత్రపటానికిసీనియర్ సభ్యులు చిలుకల రాజన్న, నాలికె రాజమౌళిపూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఆకలి, దారిద్రం. నిరుద్యోగం. ఆత్మహత్యలు, అత్యాచారాలు, హింసతోపాటు కుల-మత బేధాలు, ప్రాంతీయ తత్వాలను పాలకవర్గాలు అనైతిక రాజకీయ విధానాలతో పెంచి పోషిస్తు,సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ఆర్థిక దోపిడితో పాటు కులమత తత్వాలను పెంచి పోషించిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో మూడోసారి కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి కూడా తన మత భావాజాలన్నీ పెంపొందించుకుంటూ, మైనార్టీ మతాలపై, దళితహగిరిజన అట్టడుగు వర్గాలపై మనువాద పాలన పేరుతో దాడులకు పూనుకుంటూ వస్తుందని విమర్శించారు.గత పాలకవర్గం లాగానే కార్పొరేట్. పెట్టుబడుదారి వర్గాలకు దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టిందని అన్నారు. తన మతోన్మాద పెట్టుబడుదారి ఆర్థిక విధానాలను ప్రశ్నించిన వారిపై పాసీజంతో దురాహంకారపూరితమ ఉన్మాద చర్యలకు పడుకుంటుందని, ఎన్నికల కమిషన్, న్యాయ వ్యవస్థ లాంటి స్వతంత్ర వ్యవస్థలను తమ పత్రికలో పెట్టుకొని దేశ రాజకీయ వ్యవస్థలను కలుషితం ఇస్తుందన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ఒకే దేశం ఒకే మతం ఒకే భాష అంటూ ఒకే ఎన్నికల పేరుతో జమిలి ఎన్నికల విధానానికి ఒడిగట్టి ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ విలువలనుసమాధి చేస్తుందన్నారు. అనేక ఆంక్షలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలు రాష్ట్ర అభివృద్ధి పేరుతో కేంద్రంలోని బిజెపి చేసిన తప్పుడు చట్టాలను ప్రజా వ్యతిరేక విధానాలను బలపరుస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్ట్, మనువాద విధానాలకు, సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు, వ్యతిరేకంగా కార్పొరేట్, పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను కొనసాగిస్తున్న దోపిడి వర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గమనే దిశగా తరతరాలుగా అసమానలతో అనిగిమనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాలతో నిర్మూలించే దిశగా రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించేందుకు ఎం సి పి ఐ ( యు) పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి మాస్ సావిత్రి, సభ్యులు కూసం బుచ్చయ్య, మంద భద్రయ్య, వక్కల కిషన్, దామర కొండ రమేష్, బల్గూరి ప్రభాకర్ రావు, రాజేశ్వరరావు, ఇంద్రారెడ్డి, మహేశ్వరం రవీందర్, వెంకటేశ్వర్లు, సునీల్, అనిల్, బాబురావు, సమ్మయ్య, రంజిత్, రాజమౌళి, సదానందం, మల్లయ్య, సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కార్మిక సమావేశంలో పాల్గొన్న వేముల కొండ సంపత్





ములుగు సూర్య ప్రతినిధి అక్టోబర్26 మేజర్ న్యూస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ సమావేశం ములుగు జిల్లా అధ్యక్షుడు బొచ్చు ఆశోక్ అద్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్, ములుగు ఇన్చార్జి వేములకొండ సంపత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న పిలుపుమేరకు ములుగు లో సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ములుగు జిల్లా లో కార్మిక సంఘ బలోపేతం గురించి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.కార్మికులందరూ ఏకమై కార్మిక హక్కులు సాదికుంటనే చెందాల్సిన పథకాలు చెందుతాయి అన్నారు.అనంతరం కార్మికులు తమ కష్టాలు ఇంచార్జి కి తెలియజేయడం జరిగింది.సంపత్ స్పందించి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.అలాగే జిల్లా కార్మిక సంఘం బాధ్యతాయుతంగా మీకు అండగా ఉంటుంది అన్నారు.ములుగు జిల్లాలో తాత్కాలిక కమిటీ వేయడం జరిగింది.దీని ఉద్దేశం గ్రామస్థాయి,మండల స్థాయిలో కమిటీలు వేసి జిల్లా మహాసభను త్వరలో ఏర్పాటు చేసి బి.ఎన్.ఆర్ కేస్ అధ్యక్షులను ఉపాధ్యక్షులను కమిటీ మెంబర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.ఈ తాత్కాలిక కమిటీలో ములుగు జిల్లా సలహాదారులుగా అన్ని బాధ్యతలు తీసుకుంటానని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొని సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్,ప్రధాన కార్యదర్శి సంగినేని కృష్ణ,.కుమ్మరి రాజేందర్ ఎర్ర శంకర్ దేవుని భరత్ మామిడి రాంబాబు నలువాల మధు అంకరాజు దేవుళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారంపై కన్నేసిన నిందితులు అరెస్ట్

## హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

వరంగల్ క్రైమ్, అక్టోబర్ 26, సూర్య న్యూస్ , యజమానిని కొట్టి బంగారం ఆభరణాలు దోపిడీకి ప్లాన్ వేసిన డ్రైవర్ తో సహా ముగ్గురు సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుండి పోలీసులు లక్ష యాభై ఎనిమిది వేల రూపాయల నగదు, రోల్డ్ గోల్డ్ ఉంగరం, గొలుసు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో నర్సంపేట ప్రాంతానికి చెందిన బైరి రాము, రావుల అరుణ్ కుమార్ , ఒర్సు గణేష్ లు ఉన్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ ప్రధాన నిందితుడు బైరి రాము కీర్తి రవీందర్ అనే వ్యక్తి వద్ద కారు డ్రైవర్ చేరాడు. అప్పటి నుండి యజమాని ఒంటి మీద చోరి చేసేందుకు నిందితుడు తన మిత్రులైన మిగితా ఇద్దరు నిందితులతో కల్సి బంగారు ఆభరణాలు ప్లాన్ వేసాడు. ప్లాన్ లో భాగంగా ఈ నెల 13వ తేదిన బాధితుడు నిందితుడితో కలసి రాత్రి సమయంలో న్యూ శాయంపేట చెరువు కట్టపై ప్రయాణిస్తున్న సమయంలో ఇద్దరు నిందితులు ప్రధాన నిందితుడు బాధితుడుని కొట్టి అతని ఒంటిపై వున్న 31 గ్రాముల బంగారం, సెల్ ఫోన్



ను దోపిడీ చేశారు . బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు వారికి అందుబాటులో ఉన్న పరిజ్ఞానం ను వినియోగించు కొని కారు డ్రైవరే ప్రధాన నిందితుడిగా గుర్తించి అతనిని అరెస్ట్ చేసి విచారణ చేయగా నేరాన్ని అంగీకరించడం తో పాటు అతడు ఇచ్చిన సమాచారం మేరకు మిగితా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లుగా తెలిపారు. దర్యాప్తులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఎస్సై ఫణి, కానిస్టేబుళ్లు ప్రభాకర్, లీయాఖత్ ఆలీ, సత్యనారాయణ రఘులను అభినందించారు.

# పైడిపల్లిలో పోలీసుల కార్డెన్ సర్చ్



## సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్

## ఏనుమాముల ఇన్స్పెక్టర్ ఎ.రాఘవేందర్

వరంగల్ క్రైమ్, అక్టోబర్ 26, సూర్య న్యూస్,ఎనుమాముల పిఎస్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో ఏనుమాముల పోలీస్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుమాముల ఇన్స్పెక్టర్ ఎ.రాఘవేందర్ మాట్లాడుతూ సరైన పత్రాలు లేని 5 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. అక్రమంగా నిలువ చేసిన 10 వేల రూపాయలు విలువ గల మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మామునూర్ ఏసీపీ తిరుపతి మాట్లాడుతూ ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చుట్టు పక్కల ఏదైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే పోలీసులకు తెలియపరచాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్ , ఎస్సైలు మామునూర్ సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడుతాం



## డివిజన్ అధ్యక్షులు ఎస్ కే పాషా

తొర్రూరు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య )విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్ టియుసి టిఎస్ ఈఈ -327 డివిజన్ అధ్యక్షులు ఎస్కే పాషా, ప్రధాన కార్యదర్శి కె . వీర సోములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఐఎన్ టీ యూ సీ (టిఎస్ ఈఈ -327) యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సంఘం అండగా నిలుస్తుందన్నారు.వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా టీస్ ఈ ఈ-327 పనిచేస్తుందన్నారు. ఐ ఎన్ టి యు సి సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు.కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి మధు, నాయకులు యాకూబ్, ధరావత్ సికిందర్, నాగరాజు, సునీల్, రవికుమార్, బోజాలు, నరసయ్య, జహంగీర్, ఖాజాబీ సంధ్య పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం





వరంగల్ ప్రతినిధి అక్టోబర్26 మేజర్ న్యూస్(సూర్య)భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశిబుగ్గ ప్రాంతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కుసుమ సతీష్ బాబు లు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని అన్నారు.దేశ అంతర్గత భద్రత,విదేశాలతో సత్సంబంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగి స్తున్నదని అన్నారు.దేశ ప్రజల సంక్షేమం,పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీ కి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో సముద్రాల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి,పైర్ద ఆనంద్, కనుకుంట్ల రంజిత్,గదల కుమార్,పార్టీ ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, పైర్ద షాజన్,కోమాకుల నాగరాజు, బొడ్డు రాకేష్,మామిడాల సతీష్, బైరి మురళీకృష్ణ,అల్లి అజయ్, నాగరాజు, ప్రభాకర్, భాస్కర్, క్రాంతి,కె శ్రీనివాస్,మాధవి,వి భాగ్య, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం

### మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్



నెల్లికూరు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ ప్రభుత్వం లోనేప్రజలకు న్యాయం జరుగుతుందనిమాజీవైస్ ఎంపీపీజెల్లా వెంకటేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోనిరైతు వేదికలోబ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందినలబ్ధిదారులకుమహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళి నాయక్ చేతుల మీదుగాతహసిల్దార్ రాజుతో కలిసిమాజీ వైస్ ఎంపీపీ కళ్యాణ లక్ష్మిచెక్కులపంపిణీచేశారు. వారితోనాయకులుపెరుమాండ్ల మల్లేశం గౌడ్,చిన్నబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# జీ.పీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా పోరాడి సాధించుకుందాం

## జీ.పీ. ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య



తొర్రూరు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య )గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా ఉండి సాధించుకుందామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. అనంతరం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని.. మండల అధ్యక్షులుగా నకరకంటి మధు, ఉపాధ్యక్షులుగా సంకినేని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ యాకన్న, కోశాధికారిగా ధర్మారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలుగా దంతాలపల్లి నరసయ్య, మంద రమేష్, మహిళా కన్వీనర్ గా ధర్మారపు వెంకటమ్మ లను నియమించినట్లు ఎల్లయ్య తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు తొర్రూరు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు జి వెంకన్న, డీ.మహేందర్ ఎం.బాలకృష్ణ, మంద యాకన్న, బండ యాకన్న, ధర్మారపు వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహా నేత ఎంబాడీ రవీందర్ కు ఘన నివాళి

## నివాళులు అర్పించిన స్నేహితులు నేతలు

## స్నేహితుల ఆధ్వర్యంలో తొమ్మిదవ రోజు కార్యక్రమం



వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)మహా నేత మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడీ రవీందర్ అకాల మరణం కాంగ్రెస్ కు ఆత్మీయులకు తీరని లోటని ఆయన సన్నిహితులు నేతలు అన్నారు. ఎంబాడీ రవీందర్ శివైక్యం చెంది తొమ్మిదో రోజు సందర్భంగా నేతలు స్నేహితులు పూజలు నిర్వహించి అన్నధాన కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశబ్దాల రాజకీయ నాయకుడు అండర్ రైల్వే గేట్ ప్రాంత ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆత్మీయుడు ఎంబాడీ రవీందర్ అని కొనియాడారు. అయన అకాల మరణం రాజకీయంగా ఆత్మయంగా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అయన ఆత్మకూరు శాంతి చేకూర్చాలని భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆత్మీయంగా ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారని అన్నారు. అయన చేసిన సామాజిక ఆధ్యాత్మిక సేవ కాయాక్రమాలు ఆయనను సజీవంగా ఉంచుతాయని వారి కుటుంబానికి అవే శ్రీరామ రక్షని వారి కుటుంబానికి అందరి తరుపున ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, వడ్డె కోటేశ్వర్ రావు, ఎంబాడీ నగేష్, కారుకూరి కర్ణాకర్, బత్తుల రమేష్, మెంగని నరేష్, అప్పని కృష్ణ, గంజి రవి, మెడిశెట్టి వీర కుమార్, మెంగని రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వేదికగా అబస్టేట్రిక్స్, గైనకాలజీ 7వ వార్షికరాష్ట్ర సదస్సు



## ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ వేదికగా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన అబస్టేట్రిక్స్, గైనకాలజీ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక రాష్ట్ర సదస్సులో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు రెండు వేల మంది గైనకాలజిస్టులు హాజరైన ఈ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రధానంగా గైనకాలంజస్ట్ లు మహిళలు కాబట్టి మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలకు వివిధ దశలలో వచ్చే అనారోగ్య సమస్యలను వారికీ అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయో వృద్దులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త హీనత, పౌష్టిక ఆహార లోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు చేయాలని అన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలతో సతమతమౌతున్నారని కావున మానసిక సమస్యలు, మెంటల్ హెల్త్ పై కూడా దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి రీసెర్చ్ , పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు జరిపే విధంగా కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత అంటే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా కూడా బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు. ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినదనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ జాముున దేవి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ మధు చంద్ర, ఇతర గైనకాలంజస్ట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



## -పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూర్ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య )రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు.పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర, తొర్రూరు,తొర్రూరు పట్టణంలోని అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 60 మంది బాధితులకు మంజురైన రూ.18 లక్షల 14 వేల రూపాయల చెక్కులను అందచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని,ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఆకర్షణ పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని అన్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్మూటి గజానంద్, నాయకులు తూనం శ్రావణ్ కుమార్,బిక్షం గౌడ్,మనోహర్, నరసింహులు, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో వేగం పెంచండి



## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే వరంగల్ ఐ వి యన్ ఎం మార్కెట్ పరిశీలన

వరంగల్ ప్రతినిధి అక్టోబర్26 మేజర్ న్యూస్(సూర్య) ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ (ఐ వి ఎన్ ఏం) నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపం లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.ఇప్పటి వరకు పూర్తి చేసిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని నిర్మిత ప్లాన్ ను పరిశీలించి ఇంకా ఎంత శాతం పనులు పూర్తి కావాలో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్,ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల,ఈఈ శ్రీనివాస్,డి ఈ రాజ్ కుమార్,పండ్ల వ్యాపారుల సంఘం అధ్యక్షులు వెల్ది సాంబయ్య,ప్రధాన కార్యదర్శి చెన్న మల్లు,కోశాధికారి వెల్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరుల త్యాగాలకు గుర్తుగానే పోలీస్ ఫ్లాగ్ డే




## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య )ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా శనివారం తొర్రూరు పోలీస్ స్టేషన్ లో డబుల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ క్రీడలలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవలను నిర్వహించడం చాలా ఆనందకరమని అన్నారు..అనంతరం బ్యాడ్మింటన్ షటిల్ ఆట ఎమ్మెల్యే అడి గేమ్స్ మొదలు పెట్టారు .. ఈ కార్యక్రమంలో పోలీస్అధికారులు,. తొర్రూర్ సి ఐ కె జగదీశ్ ఎస్ ఐ జి ఉపేందర్ ప్రజాప్రతినిధుల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ యాక సాయిలుకి ఘన సన్మానం



నెల్లికుదురు అక్టోబర్ 26 మేజర్ న్యూస్(సూర్య)తొర్రూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్గామండలంలోనినైనాల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాగిరి యాక సాయలును డైరెక్టర్గా ఎన్నుకోవడంతోశనివారం మండలంలోని నైనాలగ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఆకుల లింగన్న,ఏర్పుల వీరస్వామి,పి యాదగిరి,అజ్జి డైరెక్టర్ యాకసాయిలుకుశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామయూత్ అధ్యక్షులుఏర్పుల కృష్ణ,ఉపాధ్యక్షులు దాసరి యాకన్న,ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు ఏర్పుల మహేందర్ పాల్గొన్నారు.

## మంగపేట తహశీల్దార్ గా తోట రవీందర్



మంగపేట, అక్టోబర్ 26, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండల నూతన తహసీల్దార్ గా తోట రవీందర్ ని నియమిస్తూ ములుగు అడిషనల్ కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తాడ్వాయి మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తోట రవీందర్ ని మంగపేటకు బదిలీ చేసినట్టు ఆడిషినల్ కలెక్టర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రస్తుతం మంగపేటకు డిప్యూటీ తహశీల్దార్ జబ్బురు మల్లేశ్వర్ రావు తహశీల్దార్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తాడ్వాయి తహశీల్దార్ తోట రవీందర్ పూర్తి బాధ్యతలు స్వీకరించబోనున్నారు.

# సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృషి



జఫర్ గడ్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం,విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృషి చేస్తుందని సంఘ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా జఫర్ గఢ్ మండలం లోని పలు పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జఫర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈ పర్యాయం కూడా సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరుస్తూ పోటీలో నిలిపిందన్నారు... గత ఆరు సంవత్సరాల పదవీ కాలంలో నర్సిరెడ్డి ప్రభుత్వ విద్యా రంగ సంక్షేమానికి ప్రభుత్వాలకు అనేక సూచనలు చేశారన్నారు... కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన విద్యా విధానం కాషాయీకరణకు దారి తీస్తోందని దీన్ని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని అన్నారు... రాష్ట్ర ప్రభుత్వం కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 5+3+3+4 ప్యాటర్న్ లో అనేక మార్పులు రాబోతున్నాయని వీటిని సరైన రీతిలో అమలు చేయడంలో నర్సిరెడ్డి కీలక భూమిక పోషించగలరన్నారు...జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం కోసం తనదైన శైలిలో నర్సిరెడ్డి కృషి చేసిఅనేక ఫలితాలు సాధించారన్నారు. ఇదే క్రమంలో గత డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ విద్యారంగ సంక్షేమ కోసం ఈ ప్రభుత్వానికి నర్సిరెడ్డిఇచ్చిన సూచనల మేరకు ఈ విద్యా సంవత్సరం జూన్ నుండి ఎంతో వేగంగా అనేక మార్పులు జరిగాయని అన్నారు. జూన్ నెలలో మల్టీ జోన్ 2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు.. రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు. స్కూల్ అసిస్టెంట్ బదిలీలు.. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు. డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకాలు ఇవన్నీ నర్సిరెడ్డి కృషి వల్ల త్వరితగతిన జరిగాయని అన్నారు...సామాజిక న్యాయం కోసం... విద్యార్థుల వికాసం కోసం నర్సిరెడ్డిని గెలిపించుకోవడం ఉపాధ్యాయులబాధ్యత అని అన్నారు. ప్రచారం లో సంఘ జనగామ జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, చిక్కుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా గన్ను నర్సింహులు



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 26,మేజర్ న్యూస్(సూర్య): ఆర్యవైశ్య సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన గన్ను నర్సింహులు నియమితుల య్యారు.ఈ సందర్భంగా శనివారం నర్సింహులు మా ట్లాడుతూ ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన ని యామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 22 మందికి హెచ్ఐవి టెస్టులు అందరికీ నార్మల్ ఎమ్మెల్ హెచ్ పి అన్వేష్




నర్సింహులపేట అక్టోబర్ 26 సూర్యా మేజర్ న్యూస్. 22 మందికి హెచ్ఐవి టెస్టులు అందరికీ నార్మల్ ఎమ్మెల్యే హెచ్ పి అన్వేష్. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో హెచ్ఐవి టెస్టులు 22మందికి చెయ్యగా అందరికీ నార్మల్ వచ్చినట్లు ఎమ్మెల్ హెచ్ పి అన్వేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం ప్రసన్నకుమారి, కృష్ణవేణి, ఆశ వెంకటలక్ష్మి,సంపూర్ణ,రక్షణ టీమ్ మెంబర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై నిఘా పెంచాలి



### అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### 16వ డివిజన్ లోని అభివృద్ధి పనులపై సమీక్షా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 16వ డివిజన్ కీర్తి నగర్,గరీబ్ నగర్ లో విడివిడిగా జరిగిన సమీక్ష సమావేశంలో అభివృద్ధి పనుల పురోగతి,సమస్యల పరిష్కారంపై శనివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వారి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇవ్వడం ఇచ్చారు. అన్ని శాఖల అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూడివిజన్ లలోఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.విద్యా, వైద్యం పేద ప్రజలకు అందేలా అధికారులు నిరంతరంగా కృషి సారించాలన్నారు. ప్రతి డివిజన్ లో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా అందచేయాలన్నారు. మహిళా అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడుతూ మహిళా సాధికారత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు.గంజాయి,మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై గట్టిగా నిగా పెంచాలని, వాటిని సప్లై చేసే వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు.డివిజన్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, దోమల నివారణకు ఫాగింగ్ ,ఆయిల్ బాల్స్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి కొమరారెడ్డి, ప్రొఫెసర్ గాదె దయాకర్, ధూపాకి సంతోష్,దాసారపు సారయ్య, ఎఈ,డీఈ లు పాల్గొన్నారు.



# రామప్పలో ముగిసిన యునెస్కో వరల్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్



వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: యునెస్కోవరల్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ – 2024 యువ టూరిజం క్లబ్ వాలంటీర్ క్యాంపు – 2024 కార్యక్రమంలో భాగంగా 12 రోజులుగా దిగ్విజయంగా పూర్తి చేసుకుని శనివారం వాలిడిక్టరీ ఫంక్షన్ చేయడం జరిగింది.ఈ వ్యాలిడిక్టరీ ఫంక్షన్ కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి కాకతీయ హెరిటేజ్ బీపీ ఆచార్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి డిప్యూటీ సూపరిండెంటింగ్ ఆర్కియాలజిస్ట్ హైదరాబాద్ సర్కిల్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ ఎం.పాండురంగా రావు,వరల్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ – 2024 కోఆర్డినేటర్ శ్రీధర్ రావు, జిల్లా టూరిజం ఆఫీసర్ ఎం.శివాజీ,ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ మాడిపల్లి మల్లేశం,యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య మాట్లాడుతూ. 12 రోజులలో వాలంటీర్స్ ఏం నేర్చుకున్నారు? ఏ విధమైన ట్రైనింగ్ తీసుకున్నారని ప్రతి ఒక్కరిని అడిగి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. తర్వాత డిస్టిక్ కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనింగ్ అనేది మీకు ఒక ఐడియా జనరేట్ కావడానికి మిమ్మల్ని మోటివేట్ చేయడానికి ఉపయోగపడుతుంది కానీ మన వ్యక్తిత్వం, వికాసం,డెవలప్ చేసుకోవాలి తద్వారానే ఇలాంటి డ్రైవింగ్ సన్నీ కూడా మీకు మోటివేషన్ గా ఉపయోగపడతాయి అని అన్నారు.ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ. సక్సెస్ ఫుల్ గా మూడవసారి వరల్ హెరిటేజ్ వాలంటీర్ ప్రోగ్రాం పూర్తి చేసుకున్నామని, ఈసారి తెలంగాణ ప్రభుత్వం పర్యాటక శాఖ ప్రోత్సాహంతో యువ టూరిజం క్లబ్ వాలంటీర్ ప్రోగ్రాం సైతం 40 మంది స్టూడెంట్స్ తో వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ 40 మందిని,మొత్తం 18 మెంబర్స్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అన్ని సబ్జెక్టులలో వివిధ రకాలైన ప్రొఫెసర్లను పిలిచి వీరికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. యువ టూరిజం క్లబ్స్ స్టూడెంట్స్ ను పంపించిన ప్రిన్సిపాల్స్, కాలేజ్ మేనేజ్ మెంట్స్ కు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని తానై నడిపించిన పాండురంగారావుకు కాకతీయ ట్రస్ట్ కు తెలంగాణ టూరిజం సెక్రటరీ,పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డికి,ఈ ప్రోగ్రాం వెనుక పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా స్టాఫ్ తెలంగాణ టూరిజం స్టాఫ్ కు ఎండోమెంట్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్ అహంకార పూరిత ధోరణి మార్చుకోవాలి



## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):కేటీఆర్ అహంకార పూరిత ధోరణి మార్చుకోవాలనిఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన వారిని కేటీఆర్ రాజకీయ వ్యభిచారి అనడం సిగ్గుచేటని అన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం వచ్చిన తర్వాత ఎందరో పార్టీ మారారని ఇప్పటికా పార్టీ ఫిరాయింపులపై కోర్టు తీర్పులకు కట్టుబడి ఉంటామన్నారు.కేటీఆర్ అహంకారంతో బలుపు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. కెటిఆర్ 2014 ముందు నీ ఆస్తులు ఎంత,2024 నాటికి నీ ఆస్తులు ఎంతో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గురివింద గింజ తన కింద నలుపు ఎరుగది అన్నట్లు కేటీఆర్ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. 2014 లో పార్టీ మారిన తలసాని శ్రీనివాస్ యాదవ్ కు, 2018 లో కాంగ్రెస్ నుండి గెలిచిన సబిత ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు తెర లేపిందే బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నీ అయ్య కెసిఆర్ పార్టీలు మారిండు ఆయన కూడా రాజకీయ వ్యభిచారేనా అని ఎద్దేవా చేశారు.కెటిఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని కడియం హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం నేర్పినా కూడా కేటీఆర్ కు అహంకారం తగ్గలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో పీఏసిఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,చింత ఎల్లయ్య,సింగపురం వెంకటయ్య, చిల్పూర్ గుట్ట మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,జిల్లా నాయకులు ఘూర్ల శంకర్,అంబటి కిషన్ రాజు, తెల్లాకుల రామకృష్ణ, కోతి రాములు గౌడ్, దూదిపాల నరేందర్ రెడ్డి, తోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు

వేలేరు, అక్టోబర్ 26 సూర్య న్యూస్: గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్ ఐ అజ్మీర సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టాస్క్ ఫోర్స్ వేలేరు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో హుజురాబాద్ మారుతీనగర్ కు చెందిన మాటూరి తరుణ్ (20) అనే యువకుడు శనివారం వేలేరు బస్టాండ్ వద్ద భయపడుతూ కన్పించాడు. అనుమానంతో వేలేరు పోలీసులు యువకుడిని పట్టుకుని తనిఖీ చేయగా సూమారు 410గ్రాముల గంజాయి దొరికింది. గంజాయి సూమారు రూ.11,250ల విలువ ఉంటుందని ఎస్ ఐ అంచనా వేశారు.

యువకుడి వద్ద రూ.8,900 నగదు, ఒక 900నగదు, సెల్ ఫోన్ సీజ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ వివరించారు. గంజాయి తో పట్టుబడిన యువకుడి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మతి స్థిమితం కోల్పోయిన వృద్ధురాలని చేరదీసిన సఖి

చిట్యాల, అక్టోబర్ 26 మేజర్ న్యూస్: మండలంలోని గిద్దముత్తారం గ్రామంలో బస్సు షెల్టర్ లో వృద్ధ మహిళ ఉంటుందని తెలియడంతో శనివారం ఆ మహిళను సఖి సెంటర్ వారు చేరదీశారు. ఆ గ్రామానికి చెందిన బైరి కుమార్, హరీష్ గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు మహిళా హెల్ప్ లైన్ 181 కి తెలపడంతో వృద్ధ మహిళ మతిస్థిమితం కోల్పోయి ఉందని గమనించి భూపాలపల్లి జిల్లా సఖి సెంటర్ కి అడ్మిన్ గాయత్రి ఆధ్వర్యంలో బృందం వృద్ధ మహిళని ఇంటికి పంపించడం కోసం వివరాలు సేకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. వృద్ధ మహిళకు సహాయం చేయడం కోసం మహిళా హెల్ప్ లైన్ కి కాల్ చేసి సమాచారం అందించిన గిద్దముత్తారం చెందిన వ్యక్తులు బైరి కుమార్, హరీష్ లను అభినందించారు. ఈ సందర్భంగా సఖి అడ్మిన్





గాయత్రి మాట్లాడుతూ జిల్లాలో బాధిత మహిళలు తమ సమస్యల పరిష్కారానికి సఖి సెంటర్ ను ఆశ్రయించాలని, వారు రాలేని పక్షంలో మా సఖి నెంబర్ నెంబర్ 8500009433 కి ఫోన్ చేస్తే సఖి సెంటర్ కి తీసుకు వస్తారని, మీ చుట్టు పక్కల ఎవరైనా బాధిత మహిళలు, వృద్ధులు ఉన్నచో వారికి సంబంధించిన సమాచారాన్ని 181 టోల్ ఫ్రీ నెంబర్ కి మా సఖి సెంటర్ నెంబర్ 8500009433 కి గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను రహస్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ రెస్క్యూ లో మల్టీ పర్పస్ సుమలత, డ్రైవర్ కుమార్ పాల్గొన్నారు.

# పాలంపేటలో ఫాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్ కాంపెయిన్

### చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ముఖ్య అతిధిగా జిల్లాప్రధాన న్యాయ మూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ




వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 26 మెజర్ న్యూస్ సూర్య : న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్ లేబర్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా పాలంపేట లో హరిత హోటల్ నిర్మిస్తున్న (అసంఘటీత కార్మికులు మరియు వలస కార్మికులు) భవన నిర్మాణా కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.వి.పి. సూర్య చంద్రకళ పాల్గొని



మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర సూచనల మేరకు అక్టోబర్ 20 నుండి నవంబర్ 21 వరకూ పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్ లేబర్ కాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, నేటి బాలలే రేపటి పౌరులని, లేబర్ కార్డు ప్రయోజనాలు, ఈ-శ్రమ్ కార్డు యొక్క ఉపయోగల గురించి వివరిచారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అందరికి న్యాయం అందిచాలనే ఉద్దేశంతో టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్ ను ఆవిష్కరించి ఉచిత న్యాయ సలహా కొరకు 15100 ఫోన్ చేయవచ్చని చెప్పడం జరిగింది అన్నారు. అలాగే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయ సహాయం పొందడానికి క్రింద పేర్కొన్న వారు అర్హులుఅన్నారు. మహిళలు, పిల్లలు షెడ్యూల్ కులాలు, తెగకు చేందిన వారు, మతి స్థిమితం లేని వారు అవిటి వారు, పరిశ్రామిక కార్మికులు, జాతీయ విపత్తు, వార్షిక ఆదాయం మూడు లక్షలకు మించని వ్యక్తులు కూడా ఉచిత న్యాయం కోసం అర్హులు అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, వి. వినోద అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. వినయ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ బి.శ్యామ్ ప్రసాద్, బార్ అసోసియేషన్ జనరల్ సేక్రటరీ కే. సునీల్ కుమార్, సీనియర్ న్యాయవాది సి. హెచ్. వేణుగోలా చారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, వెంకటాపురం ఎస్ఐ జక్కుల సతీష్ , డిసిపిఓ ఓంకార్, భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రుక్సానాకు గౌరవ డాక్టరేట్



భూపాలపల్లి, అక్టోబర్ 26, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న రుక్సానా మొహమ్మద్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి కామర్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ శంకరయ్య పర్యవేక్షణలో 'కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ కంపెనీస్' అనే అంశంపై పరిశోధన చేసి ఉత్తీర్ణురాలైనందున ఉస్మానియా యూనివర్సిటీ రుక్సానా మొహమ్మద్ కు కామర్స్ విభాగంలో డాక్టరేట్ అందజేసింది. పరిశోధనలో పర్యావరణ హితం కోసం పర్యావరణంకి కార్పొరేషన్ కంపెనీలు తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తూ భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణకు కంపెనీలు నిర్వర్తించాల్సిన చర్యలను సలహాలుగా అందించారు. ఈనెల 25 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో జరిగిన మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణురాలైనందున కామర్స్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. 5 సంవత్సరాలు కృషి చేసి డాక్టరేట్ అవార్డు అందుకున్న డాక్టర్ రుక్సానా మొహమ్మద్ ను చైర్మెన్ తో పాటు, డిపార్ట్మెంట్ హెడ్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు .పారిశ్రామిక అభివృద్ధి అతివేగంగా జరుగుతున్న నేటి సమాజంలో పర్యావరణ హితం కోసం ఇలాంటి పరిశోధనలు ఎంతో ఉపకరిస్తాయని సమావేశానికి హాజరయిన పలువురు ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు.




## ప్రభుత్వ పాఠశాలాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం లోని ప్రభుత్వ పాఠశాలాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు జడ్పీహెచ్ఎస్, ఉన్నత ప్రాథమిక, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఏ వన్ పరీక్షల కేంద్రాలు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా లేదా అడిగి తెలుసుకు న్నారు .ఇన్చార్జి ఉపాధ్యాయురాలు గతవారం విద్యార్థులకు కోడిగుడ్డు అందించలేదని తెలుపగా ఏజెన్సీ వారికి హె చ్చరించారు. ఆహారం కూరగాయలు, పప్పు సాంబారు అం దించాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల మరుగు దొడ్లను పరిశీలించారు. పాఠశాలలోని ఆధునికరించబడిన స్టీమ్ ల్యాబ్ ను పరిశీలించి ఉపాధ్యాయులచే ఐఎఫ్పి ప్యానల్ ద్వారా విద్యను ఎలా అందిస్తారో పరిశీలించారు. విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థినీ ,విద్యార్థులు చాలా కష్టపడి ఇష్టంతో చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలువాలన్నారు.పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలంటే ఐఏఎస్, ఐపిఎస్ గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షలకు పోటీపడేవారు ప్రభుత్వ పాఠశాలలో నుండి వచ్చిన వారేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గొల్ల బుద్ధారం ,సెక్రటరీ,గొల్ల బుద్ధారం తండా సెక్రటరీ ,కారోబార్, డిఎన్టిపిఎస్, ప్రధానోపాధ్యాయురాలు మానస తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఈగ మల్లేశం



వర్దన్నపేట,26అక్టోబర్(మేజర్ న్యూస్ సూర్య); వివిధ కారణాల చేత మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు.వర్దన్నపేట పట్టణానికి చెందిన బరిగెల కొమ్మాలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.పట్టణంలోని ఫిరంగడ్డకు చెందిన పూజారి శ్రీనివాస్ తల్లి పూజారి లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా పట్టణానికి చెందిన బొమ్మగాని సారంగపాణి శనివారం మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిలువేరు కుమారస్వామి,తూళ్ళ కుమార స్వామి,నిమ్మాని సోమేశ్వర రావు,సుధాకర్,బక్కతట్ల రాజు,పూజారి సురేష్,ఐత యాకాంతం,సారయ్య,కొండేటి శ్రీనివాస్, కరిమిల్ల సంపత్ రావు,చిమ్మని గోపి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

